తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :250 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 23 సోమవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 99484 62690



## చమురు, గ్యాస్ మా దగ్గరే కొనాలి

### లేదంటే పన్నుల కొరడా ఝళిపిస్తా

### ఈయూకు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్: తెలుగు వెలుగు ప్రతినిధి**

అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల పర్వం కొనసాగుతున్నది. పన్నులు తగ్గించాలని ఇటీవల భారత్‌ను హెచ్చరించిన ఆయన ఈసారి యూరోపియన్ యూనియన్‌పై విరుచుకుపడ్డారు. అమెరికా-యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య లోటును తగ్గించకపోతే, పన్నుల కొరడా ఝళిపిస్తానని శనివారం హెచ్చరించారు.చమురు, సహజ వాయువు అత్యధికంగా అమెరికా వద్ద కొనాలని చెప్పారు. ఈ విషయాన్ని తాను యూరోపియన్ యూనియన్‌కు తెలియజేశానని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. 2016-2020 మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా ట్రంప్ ఇదే వైఖరిని అవలంబించారు. యూరోప్ చాలా కాలం నుంచి అమెరికా వీపుపై గుర్రపు స్వారీ చేస్తున్నదన్నారు. అలా జరగడానికి అవకాశం ఇచ్చినది అమెరికాయేనని చెప్పారు.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అన్నదాతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది అని తెలిపారు. ఇప్పుడు మేల్కోకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతుందని చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదురించాలని సూచించారు. ఆంక్షలు.. కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎత్తులను, నక్క జిత్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయాలన్నారు.రైతులకు కేటీఆర్ రాసిన బహిరంగ లేఖ యథాతథంగా..

## కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి

# నిలదీయండి..



● అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! ● ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! ● పంట పెట్టుబడి రైతు హక్కు.. భిక్ష కాదు! రైతుకు ఏమిచ్చినా ఎంతిచ్చినా తక్కువే! ● నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటి.. ● నమ్మించి నట్టేట ముంచే వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ ను పల్లెల్లో దంచికొడదాం..! ● కొట్లాట మనకు కొత్తగాదు ● అన్నదాతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

వివరాలు 12లో

### సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్

## క్షమాపణలు చెప్పాలి :

### మంత్రి వెంకట్‌రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు.

వివరాలు 12లో



### వసుంధర రాజే కాన్వాయ్‌లోని

## వాహనం బోల్తా..

### పోలీసులకు గాయాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జైపూర్: బీజేపీ సీనియర్ నాయకురాలు వసుంధర రాజే కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం బోల్తా పడింది. ఈ సంఘటనలో నలుగురు పోలీసులు గాయపడ్డారు. వెంటనే స్పందించిన ఆమె గాయపడిన పోలీసులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మాజీ సీఎం వసుంధర రాజే ఆదివారం ఆ జిల్లాలోని బాలి గ్రామానికి వచ్చారు. మంత్రి ఒటారం దేవాసి తల్లి మరణంపై సంతాపం తెలిపారు.

వివరాలు 12లో

### మా హామీలన్నీ అమలు కాకపోవడం

# నిజమే..

### అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన సీఎం రేవంత్



▶▶ఇందుకు కారణం బీఆర్ఎస్సే ▶▶వచ్చిన ఆదాయం, చేస్తున్న అప్పులు మొత్తం చెల్లింపులకే ▶▶అందుకే ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోతున్నాం ▶▶రూ.2 లక్షల వరకు రుణాలు మాత్రమే మాఫీ చేస్తామన్నాం ▶▶1.27 లక్షల కోట్లుంటే ఎన్నో అద్భుతాలు చేసేటోడిని! ▶▶తొక్కుకుంటూ ఇక్కడికి వచ్చిన.. అడ్డొస్తే తొక్కుతూ పోతా ▶▶అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 21 (తెలుగు వెలుగు ప్రతినిధి):**

వివరాలు 12లో



## కువైట్ ప్రధానిని భారతదేశానికి ఆహ్వానించిన ప్రధాని మోదీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

: ప్రధాని నరేంద్రమోదీ కువైట్ ప్రధానిషేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబా ను భారత దేశానికి ఆహ్వానించారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు.

వివరాలు 12లో

### దేశ ఇంధన వనరులను తీర్చడంలో సింగరేణి

## కీలక పాత్ర :

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పెద్దపల్లి : తెలుగు వెలుగు ప్రతినిధి**



దేశంలో ఇంధన వనరులను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులకు,సిబ్బంది, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు.తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి, మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు.సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్మికులు శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని కోరారు.

### తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది :

### ఎమ్మెల్సీ కవిత

**తెలుగు వెలుగు ప్రతినిధి**



వివరాలు 12లో

### అల్లు అర్జున్‌కు అండగా

## కేంద్రమంత్రి బండి సంజయ్..

### నువ్వేమైనా పరామర్శించావా అని రేవంత్ రెడ్డిపై ఫైర్



**తెలుగు వెలుగు ప్రతినిధి**

సినీ ఇండస్ట్రీపై సీఎం రేవంత్ రెడ్డి పగబట్టారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అనవసరంగా అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మృతిచెందడం బాధాకరమని అన్నారు. ఆ విషయాన్ని అందరూ ఖండించారని తెలిపారు. మృతురాలి కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారని చెప్పారు.

వివరాలు 12లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## కాంగ్రెస్ కొర్రీలతో మళ్లీ కొట్లాటలే

అన్నం పెట్టే రైతన్నల కష్టాలు తెలిసినవాడు.. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినవాడు.. చట్టాలపై అవగాహన కలిగినవాడు.. 'నేను కూడా కాపోన్నే.. నాకు కూడా పొలం ఉన్నది, వ్యవసాయం చేస్త, రైతు కష్టాలు నాకూ తెలుసు' అని కేసీఆర్ తరచూ చెప్తారు. రైతుల కష్టాలను కండ్లారా చూసిన కేసీఆర్ భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికేందుకు పలు సంస్కరణలను తీసుకువచ్చారు. అందులో భాగంగానే భూ వివాదాలకు, బ్రోకర్లు, దళారుల దందాకు చెక్ పెట్టేందుకు, వ్యవసాయ భూములకు భద్రత కల్పించే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2020, అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. కలెక్టర్‌లు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, భూ చట్టాలపై అవగాహన ఉన్న వారందరితో వందల సార్లు చర్చించిన తర్వాత 2020 నూతన ఆర్వోఆర్ చట్టం, ధరణి అనే పోర్టల్‌కు రూపకల్పన చేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ధరణి పోర్టల్ ద్వారా వేగంగా పట్టాలు చేతికందిస్తూ, భూ రికార్డులు సైతం భద్రంగా ఉంచుతూ వారిలో భరోసా నింపారు. అంతేకాదు అవినీతికి తావు లేకుండా, పైరవీలు, అవకతవకలకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ల సేవలందించారు. భూ వివాదాలు లేకుండా ధరణి తీసుకొచ్చి లక్షల మంది రైతుల సమస్యలను పరిష్కారం చేశారు.

### ధరణి సాఫ్ట్‌వేరే దిక్కు

ధరణి వచ్చిన తర్వాతనే రైతుల జీవితాలు కుదుటపడ్డాయి. తమ భూములకొచ్చిన ఢోకా లేదని గుండెపై చేయి వేసి హాయిగా నిద్రపోగలుగు తున్నారు. కానీ, కుట్రపూరితంగా ఆర్థిక నేరాలకు పాల్పడిన సంస్థలకు ధరణిని కట్టబెట్టి రాష్ట్ర భూముల సమాచారాన్ని దేశ సరిహద్దులు దాటించారని అపోహలు కలిగించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రసగించారు. ధరణి వచ్చిన నాటినుంచి నేటిదాకా సాఫ్ట్‌వేర్ ద్వారా 70 లక్షల రైతుల కోటి 52 లక్షల ఎకరాల భూమిలో ఒక్క ఎకరం కాని, గుంట భూమి కాని ఎలాంటి చిన్న మార్పు కూడా జరగలేదు. రైతులు వేలిముద్ర వేస్తేనే ధరణిలో మార్పులు జరిగాయి తప్ప ఇతరుల ప్రమేయంతో కానీ లేక ధరణి పోర్టల్ కానీ తనకు తానుగా ఎటువంటి మార్పులు చేయలేదనేది వాస్త వం. 70 లక్షల మంది భూ యజమానులైన రైతుల సాక్షిగా ఇది సత్యం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు, ధరణిపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలు దుష్ప్రచారం, అసత్యాలు మాత్రమే. నేడు భూ భారతిలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ కేసీఆర్ తెచ్చిన ధరణి సాఫ్ట్‌వేర్ కావడం గమనార్హం.

భూ రికార్డుల చరిత్ర: కాకతీయ రాజులు (1163-1323) మొదట అనేక చెరువులు, కాలువలను తవ్వించి వ్యవసాయానికి నీటిపారుదల సౌకర్యం కలిగించిన తర్వాత, రైతులు భూమిలో పంటను మూడేండ్లు ఉచితంగా పండిచుకునేవారు తర్వాత 4వ సంవత్సరం నుంచి రెవెన్యూ సుంకం 1/4 నుంచి 1/2 వరకు వసూలు చేసేవారు.

షేర్ షా సూరి (1486-1545) మొట్టమొదటిసారి క్రమపద్ధతిలో భూ సర్వే చేయించారు. రెవెన్యూ సుంకం ఎకరాకు పండిన పంటలో 1/3 లేక 1/4 వంతు వసూలు చేసేవారు. వసూలు కోసం అమ్మిన్, మొగ్దుం, షిక్దర్, పట్వారీ అనే అధికారులను నియమించారు. (1556-1605) షేర్ షా సూరి రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను అక్బర్ సవరించి గత పదేండ్ల సగటు పంట దిగుబడిపై రెవెన్యూ సుంకాన్ని వసూలు చేసేవారు.

1880 దశకంలో అప్పటి నిజాం రాష్ట్ర ప్రధానమంత్రి సాలార్ జంగ్ రెవెన్యూ సంస్కరణలను తెచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండటం కోసం 'వతన్‌దారి' విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడే ప్రతి రెవిన్యూ గ్రామంలో కరణం పటేల్ (పట్వారీ), మాలిపటేల్ (నీటి తీరువా, ఇతర పన్నులు), పోలీస్ పటేల్ (శాంతిభద్రతలు) వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ మూడు వ్యవస్థల వల్ల గ్రామా ల్లో ప్రజలు నానా అవస్థలు పడటం, ఆ వ్యవస్థలపై అనేకమా ర్లు ఉద్యమించటం వంటి అంశాలను మనం చరిత్రలో చదివాం. 'మా భూమి', 'భక్త రామదాసు' చిత్రాల్లో కనులకు కట్టినట్టుగా ఈ వ్యవస్థల దురాక్రమణలను అందరు చూసినవారే.

1971లో అప్పటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు భూ సంస్కరణలు, భూ పరిమితి చట్టం (ల్యాండ్ సీలింగ్) తీసుకువచ్చి భూస్వాముల వద్ద ఉన్న వందల ఎకరాల భూమిని గ్రామీణ పేదలకు పంచి ఎంతోమంది ప్రజలకు జీవనాధారం కల్పించారు. అప్పటినుంచే చిన్న, సన్నకారు కమతాలు ఏర్పడ్డాయి. 1984లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక జనవరి 10న పటేల్, పట్వారీ వ్యవస్థను ఎత్తివేశారు. నాటి కేంద్ర ప్రణాళిక సంఘం తన సర్వేలో భూ వివాదా ల గురించి నివేదికలో గ్రామీణ ప్రాంతాల్లో 2%, పట్టణ ప్రాంతాల్లో 14%, నగర పరిసరాల్లో 28% ఉన్నట్టుగా వెల్లడించింది. ఇక సివిల్ కోర్టులలో భూ వివాదాల కేసులు మూడింట రెండు వంతులున్నట్టు వెల్లడించింది. భూమిపై హక్కులు వాస్తవ పరిస్థితి కచ్చితంగా తెలిపే రికార్డులు, మెరుగైన భూ పరిపాలన విధానం వల్ల స్థూల దేశీయోత్పత్తిలో 1.3 శాతం పెరుగుతుందని ఒక అంచనా. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో భూమిపై యాజమాన్య హక్కులను పూర్తిగా భద్రత కల్పించే టైటిల్ గ్యారెంటీ వ్యవస్థ ఉన్నది. 2012లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ అమెండ్‌మెంట్ యాక్ట్‌ను ప్రవేశపెట్టింది. కానీ, రాష్ట్రంలో ఉన్న మొత్తం సాగు భూమిలో కేవలం 0.58 శాతం మాత్రమే ఈ చట్టం ద్వారా పంచగలిగింది. బీహార్ ప్రభుత్వం 2009లో బీహార్ ల్యాండ్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేసింది. కానీ, ఈ చట్టం కేవలం పెండింగ్ కేసుల పరిష్కారంపైనే దృష్టిపెట్టింది. కానీ, రెవెన్యూ వ్యవస్థలోని లోపాలకు ఎలాంటి పరిష్కారం చూపెట్టలేదు. భూ రికార్డుల ప్రక్షాళన (ఎల్‌ఆర్‌యూపీ): రెవెన్యూ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని 2017లో చేపట్టింది. దాదాపు 86 ఏండ్ల తర్వాత దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం 2017 సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు వంద రోజుల్లో భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన (ఎల్‌ఆర్‌యూపీ), రెవెన్యూ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించింది. రాష్ట్రంలోని 584 మండలాల్లోని 10,823 రెవెన్యూ గ్రామాల్లో 1,507 బృందాలతో సర్వే నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన రెవెన్యూ శాఖ ఉద్యోగులకు ప్రోత్సాహకంగా ఒక నెల వేతనాన్ని అందించింది. తెలంగాణ రాష్ట్ర మొత్తం భూభాగం 1,12,077 చదరపు కిలోమీటర్లు కాగా, మొత్తం భూవిస్తీర్ణం 2.80 కోట్ల ఎకరాలు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 1.78 కోట్ల సర్వే నెంబర్లలో ఉన్న 72,09,694 ఖాతాలకు చెందిన 2,38,28,180 ఎకరాల భూ రికార్డులను పరిశీలించారు. ఇందులో కోటి 42 లక్షల ఎకరాలు వివాదాలు లేని వ్యవసాయ భూమిగా గుర్తించి పార్ట్-ఏలో చేర్చారు. 16.5 లక్షల ఎకరాల భూమి చుట్టూ పలు వివాదాలున్నట్టు నిర్ధారించి పార్ట్-బీలో చేర్చారు. 80.6 లక్షల ఎకరాలు సాగుకు యోగ్యం కాదని నిర్ధారించారు.

## కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి

# నిలదీయుండి..

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ రైతన్నలకు వందనం..!**

నిన్న శాసనసభలో రైతు భరోసా మీద జరిగిన చర్చను మీరు చూసే వుంటారు! రైతు భరోసా పైనా ఏమీ చెప్పకుండా.. ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి! బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులను ప్రదర్శించాడు! రైతు భరోసా పథకంపైన ఆంక్షలు.. అనుమానాలు.. సందేహాలు వేటికి సమాధానం చెప్పకుండా దాట వేసింది ప్రభుత్వం!అంతేకాదు.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుబంధు పథకంపై పచ్చి అబద్ధాలతో కూడిన దుష్ప్రచారాన్ని, దాడిని చేశారు! అన్నంపెట్టే రైతును దొంగలా చిత్రించే దుర్మార్గానికి ఒడిగట్టారు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే.. కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది..! తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు.. మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి తప్పించుకుంది సర్కారు!

రైతన్నలారా రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇది! స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం..ఏవో మాయోపాయాలు చేసి మమ అనిపించి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నారు!అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది..! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు ..గోస మాత్రమే మిగులుతుంది!ఉమ్మడి రాష్ట్రంలో సాగు సంక్షోభం లో మునిగి.. వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోవడానికి కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక పాలసీలను పథకాలను ప్రవేశపెట్టింది.! తెర్లైన రైతు తేరుకున్నడు.. ఆగమైన ఎవుసం బాగుపడ్డది! ముఖ్యంగా.. రైతుకు రంధి లేకుండా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది! రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయి చాచే దుస్థితి లేకుండా వానాకాలం.. యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే ఒక అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు!కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో తేడా చూప కుండా ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించాం! మొత్తం 11 సీజన్లలో 73 వేల కోట్ల రూపాయలను కర్షకుల ఖాతాల్లో జమ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం! అవినీతికి.. లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు! యావత్ ప్రపంచం మెచ్చింది..దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి! అంతేకాదు మరో 28వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డాయి! ఈ రెండు స్కీమ్ ల ద్వారానే అక్షరాలా లక్షకోట్ల రూపాయలు అన్నదాతల ఖాతాల్లో డైరెక్ట్ గా జమయ్యాయి! దుక్కి దున్నేవాడి దుఖం తీర్చాలన్న లక్ష్యంలో %% రైతన్న మీద ప్రేమతో ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలు చేసాం! ప్రతి పైసాను సద్వినియోగం చేసుకొని..పుట్లకొద్ది పంటలు పండించి లక్షల కోట్ల సంపద సృష్టించారు మీరు!2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్లైనా అధికారంలోకి రావాలని అన్ని వర్గాలతో పాటు రైతాంగానికి కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చిన హామీలను గుప్పించింది! కేసీఆర్ ఎకరానికి 10వేలే ఇస్తున్నడు.. మేం పవర్ లోకి వస్తే 15 వేలు ఇస్తామని వాగ్దానం చేసారు! రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 15వేలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు! గద్దెనెక్కిన వంద రోజుల్లో తప్పకుండా అమలు చేసి చూపిస్తామని గ్యారెంటీ కార్డులు ఇంటింటికి తిరిగి పంచారు! కాంగ్రెస్ పార్టీ గెలిచి.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం గడిచిపోయింది! ఇంతవరకూ రైతు భరోసా జాడా పత్తా లేదు! పదిహేను వేలు ఇయ్యలేదు సరికదా వున్న పదివేలను ఊడగొట్టారు! ఇప్పటికే రెండు పంట సీజన్లు అయిపోయాయి.. మూడో సీజన్ కూడా వచ్చేసింది! ఈ వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారు! నిన్న యాసంగి రూ.2500 కోత వేసారు! ఇప్పటి యాసంగి ఇస్తారో లేదో తెలియదు! మొత్తంగా ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! అన్నదాతల ఖాతాల్లో పడాల్సిన పైసలు ఇవి! రైతులకు హక్కుగా రావాల్సిన సొమ్ము ఇది! వదులుకోవద్దు!అందుకే ప్రతి రైతు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలి! ఈ సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని చెబుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! అందరి రైతులకు ఇస్తారా లేదా అని శాసన సభలో ప్రశ్నిస్తే సప్పుడు లేదు సమాధానం లేదు! పైగా రాళ్లూ రప్పలకు ఇచ్చి రైతుబంధు ఇచ్చి దుర్వినియోగం చేసారని అడ్డగోలు గా వాదించారు కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు! సర్కారు వైఖరిని గమనిస్తే అర్థంలేని కొర్రీలు .. కోతలు పెట్టి అరకొరగా అమలు చేసి రైతు భరోసా ఇచ్చేసినం అని చెప్పి చేతులు దులుపుకోవాలని కుట్ర చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమైతున్నది! అసలు..కొత్తగా ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా వేసే రాగం ఎందుకు అందుకున్నారు? ఇప్పుడు వేసేది వానాకాలం పైసలా? యాసంగి పైసలా? ఏడాదికి ఒకే పంటకు ఇస్తారా.? రెండు పంటలకు వేస్తారా? ఈ కుట్రను కూడా రైతాంగం గుర్తించాలి! ఇప్పుడు వేయాల్సింది ఎకరానికి రూ,7500 కాదు..రూ.17500 అని అన్నదాతలు గట్టిగా అడిగితీరాలి!రైతు భరోసా విధి విధానాలు నిర్ణయిస్తామని కేబినెట్ సబ్ కమిటీ వేసి కాలయాపన చేసారు! జిల్లాల్లో సదస్సులు పెట్టి అభిప్రాయ సేకరణ అంటూ ఇంకొంత కాలం సాగదీసారు! ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి 15వేలు ఇస్తామన్నారు..? ఇప్పుడెందుకు ఈ నాటకాలు! ఎన్నికలు ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నారా? గత ఏడాది కాలంగా లీకులు ఇస్తూ ఇన్ కం టాక్స్ కట్టేవాళ్లకు పాన్ కార్డు వున్న వాళ్లకు రైతుబంధు కట్ అని పత్రికల్లో కథనాలు రాయించారు! లక్షలాది మంది ఉద్యోగులకు ఇక భూమితో బంధం తెంపేస్తారా? బ్యాంకు లోన్లు సులభంగా రావడం కోసం ఐటీ చెల్లించి.. పాన్ కార్డు తీసుకున్న వాళ్లందరి నోట్లో మన్నుకొడతారా?కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో కుతంత్రం కూడా చేస్తున్నది! కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నారు! అదే.. గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు! 70 లక్షలకు పైగా రైతన్నలు వుంటే..30 లక్షల మందికి కూడా పీఎం కిసాన్ రావట్లేదు! ప్రతియేటా లబ్దిదారుల సంఖ్య పడిపోతూనే వుంది! పీఎం కిసాన్ గైడ్ లైన్స్ పెద్ద దగా.. కాంగ్రెస్ దగాకోరులు ఢిల్లీలో పీఎం కిసాన్ మార్గదర్శకాలు వద్దంటారు.. గల్లీలో వాటినే ముద్దంటున్నారు!ఇప్పటికే బడేభాయ్ బాటలోనే చోటే భాయ్ నడుస్తున్నడు.. రైతు భరోసా విషయంలో కూడా ఆ తోవలోనే పోతే.. 40 లక్షల మంది పైగా అన్నదాతలకు మొండిచెయ్యే గతి! రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ.22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లుకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! వాస్తవం ఏంటంటే..వానాకాలంలో పోల్చితే యాసంగిలో సాగు తగ్గుతుంది! పత్తి, పసుపు, చెరుకు వంటి పంటలు రెండు సీజన్లు వేయడం సాధ్యంకాదు! కేసీఆర్ ప్రభుత్వం నాడు.. యాసంగిలో కూడా వానాకాలం లెక్క ప్రకరామే రైతుబంధు పైసలు జమ చేసింది! యాసంగిలో వేసిన రైతు బంధు పైసలను దుర్వినియోగం లెక్కల్లో వేసి అన్నదాతలను దొంగలుగా చేసి చూపుతున్నారు.. కాంగ్రెస్ గజదొంగలు!ఇప్పుడు సీఎంగా వున్న రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు రెండు పంటలకు కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని మయాదారి ముచ్చట్లు చెప్పాడు! ఆ మనిషే ఇప్పుడు.. రెండో పంటకు ఇచ్చిన రైతుబంధుపై తప్పుడు ప్రచారం చేసి కర్షకులను కించ పర్చేలా మాట్లాడుతున్నడు! ఖజానాలో సొమ్మంతా రైతు కొల్లగొట్టినట్టు ప్రచారం చేయడం సమంజసమా? ఐదెకరాలు లోపే ఇస్తామని.. పంటలు వేసారో లేదో సర్వేలు చేసి డబ్బులు వేస్తామని అన్నం పెట్టే రైతు మీద ఆంక్షలు పెట్టడం అనుమానించడం న్యాయమా? ఒక్క రైతుకే ఎందుకు ఇన్ని షరతులు..! అన్నంపెట్టే వాళ్లంటే అంత అలుసా? ఎన్నికల ముందు.. అందరికీ అన్నీ అని చెప్పి.. ఇప్పుడు కొందరికే అని మాట మార్చడం నీతిలేని నీచమైన మోసం కాదా? నిజానికి..రైతుబంధు లబ్ధి దారుల్లో 80 శాతం దళిత గిరిజన బహుజన రైతులే వున్నారు! పదెకరాలు పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే వున్నారు! బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ లెక్కలను పక్కాగా తేల్చింది! ఈ వాస్తవాలను కప్పిపుచ్చి.. రైతుబంధు మీద తప్పుడు ప్రచారం అందుకున్నారు!పంట పెట్టుబడి రైతు హక్కు.. భిక్ష కాదు! రైతుకు ఏమిచ్చినా ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా ఎన్ని గండాలో రైతుకు! రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు రైతు కూలీల బతుకుదెరువు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వాల్సిందే కదా! రైతన్నకు ఇచ్చే సాయాన్ని దానధర్మంగా చూడొద్దు.. భారంగా చూడొద్దు బాధ్యతగా చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి.. నాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి పైసలు గ్యారెంటీ ఇస్తామని బహిరంగ లేఖ రాసాడు! అసలు రైతుతో పాటు.. కౌలు తీసుకున్న రైతుకు కూడా ఎకరానికి 15వేలు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు! ఆ 22 లక్షల మంది కౌలు రైతులు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు రైతు భరోసా కోసం..! సంక్రాంతి తర్వాత వేసే రైతు భరోసా కౌలు రైతులకు పడుతుందో లేదా అని అడిగితే సర్కారు నుంచి సమాధానం లేదు!చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను తిప్పికొట్టాలి! గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు గల్లా పట్టి నిలదీయాలి..! నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటని మంత్రులను ఎమ్మెల్యేలను నిగ్గదీసి ప్రశ్నించాలి! రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలి! మౌనంగా వుంటే దగా పడతాం..! నోరు విప్పకుంటే అన్యాయమైపోతాం..! సాధించుకున్న పెట్టుబడి హక్కు గంగలో కలిసిపోతుంది!మీతో కలిసి మేము నడుస్తాం..! మీ ఆందోళనకు అండగా వుంటాం..! నమ్మించి నట్టేట ముంచే వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ ను పల్లెల్లో దంచికొడదాం..! కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి..! రైతుకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం కబళిస్తుంటే చూస్తూ వూరుకోం..!మేలుకో.. తెలంగాణ రైతన్న! జై కిసాన్..జై తెలంగాణ!

## తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం

# దెబ్బతీస్తోంది :

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు. ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ ప్రధానిని భారతదేశానికి ఆహ్వానించిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

రాజకీయ, వాణిజ్య, ఇంధన, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, సాంస్కృతిక భాగస్వామ్యాలపై వీరిమధ్య చర్చ జరిగింది. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు కువైట్ బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారత విదేశాంగ శాఖ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించింది.

## సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్

# క్షమాపణలు చెప్పాలి :

మొదటి పేజీ తరువాయి

మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే దే ముగ్గులు

## ముత్యాల ముగ్గుల పోటీలు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా మియాపూర్ ప్రాంతంలో గల పరిధిలోని సత్యకళ్యాణి అపార్ట్మెంట్, ఆర్పిఆర్ కాంప్లెక్స్ ఫోర్త్ బ్లాక్ ఆల్విన్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు"లి అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి తీసి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము"లి అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం



ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు"లి అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు. శ్రీమతి కస్తూరి, శ్రీమతి శ్రీదేవి, శ్రీమతి అంజలి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, నల్లూరి పట్టాభిరామ్, పాకాలపాటి శ్రీనివాస్, అంకమ్మ చౌదరి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన జావేద్

తెలుగు వెలుగు ప్రతినిధి

జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు......

# మాజీ సర్పంచ్ రవి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

డీసీ తండా మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబ సభ్యులను వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పరామర్శించారు.వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండాకు చెందిన మాజీ సర్పంచ్ అంగోతు రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు మృతుడి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు,కొండేటి మధుకర్, తూల్ల రవి,మల్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రణస్వి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన

## మాజీ ఎంపీపీ కందగట్ల. కళావతినరహరి.

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

వరంగల్ జిల్లా సంగెం మండలం ప్రాణస్వి న్యూట్రిషన్ సెంటర్ ను కుంటపల్లి గ్రామ పంచాయతీ దగ్గర ప్రారంభించిన సందర్భంగా కందగట్ల. కళావతినరహరి మాట్లాడుతూ.ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మానవ శరీరానికి పోషకహారాలు సరిగా అందక దీర్ఘకలీక వ్యాధులకు గురివుతున్నారు.కావున హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా శరీరానికి కావలసిన సరి అయిన పోషకాలు అంది సంపూర్ణమైన ఆరోగ్యన్ని క్రమంగా సాధించవచ్చు అని తెలియచేసారు.నాగసాని. రఘునాథం మాట్లాడుతూ. హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ గత నలుబై ఐదు సంవత్సరాల నుండి వివిధ రకాల ఆరోగ్యరూగ్మాతలకు ఒక కోర్స్ తీసుకోవడం ద్వారా దివ్య ఔషాదం గ పనిచేస్తు ఇది ఒక కలియుగ సంజీవని గా ప్రతి ఒక్కరికి లైఫ్ కొచ్ సలహాలు సూచనలు పాటిస్తూ మెరుగైన ఆరోగ్యాన్ని సాధించవచ్చు అని తెలియచేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమలో క్లబ్ ఇంచార్జ్ అడ్డగట్ల శారదారఘుపతి కూ%శీ%టపల్లి మాజీ సర్పంచ్ కావటి. వెంకటయ్య,కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం. రజితసాంబయ్య మరియు ఎలుగోయా. లింగయ్య, జగన్నాధం, మొగిలయ్య, రౌతు. నర్సయ్య, దానం. స్వామి, జున్న. రాజమల్లు, పెంతల. ప్రతాప్, కావటి. రాజు, జక్క. వీరాస్వామి, దుండి. సుధాకర్, గోపతి. రాజు, సారంగం, ఎల్లాస్వామి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే

# రాజీనామా చేయాలి

## పర్వతగిరి మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయనైనది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య, సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కుమారస్వామి, చిదురు తిరుపతి మాల మహానాడు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద బ్బేటనరసయ్య మాసాని యాకూబ్, దబ్బేట చిరంజీవి, సామాజిక కార్యకర్తలు గడ్డం ఉదయ్, జిల్లా అనిల్, బి ఆర్ఎస్. మండల ఉపాధ్యక్షుడు జంగిలి యాకయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ముప్పిడి చంద్రమౌళి, చెన్నా మల్ల నరసయ్య, హర్షం యాకయ్య, బొట్ల శ్రీధర్, రాపాక శీను, బర్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



# నిఘా నేత్రాలు,నేరాలను నియంత్రించడానికి సిసి కెమెరాలు ఎంతో దోహదపడుతాయి..

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ నందు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మియపూర్ సిఐ శ్రీ.క్రాంతి కుమార్,ఎస్.ఐ నర్సింహ రెడ్డి తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాల ద్వారా నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ శాఖ వారికీ ఒక ఆయుధంగా మారిందని,నేరాలనున అరికట్టడంలో సిసి కెమెరాలు ప్రధానపాత్ర పోషిస్తుందని,సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంత వంతమైన వాతావరణంలో జీవించొచ్చు అని తెలిపారు..కాబట్టి ప్రతి ఒక్కరు తమ తమ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంక్షేమ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,వెంకట్ సుబయ్య, లక్ష్మయ్య, సుదర్శన్, కిష్టయ్య,రాము,నవీన్,రవి, యాదగిరి, పాషా, మల్లేష్, జనప్రాయా నగర్ 2 అధ్యక్షులు పరమేష్, నగర్ 1 జయసూర్య,శివ కిషోర్,సత్యనారాయణ,కొండల్ రావు,బాలాజీ,లక్ష్మీ రెడ్డి,గౌరీ ప్రసాద్, కిరణ్, లింగ్ రెడ్డి,వెంకట్ రమణ,చందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,ముజీబ్,రాజా,వాసి రెడ్డి,కులకర్ణి,డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు..



# జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

## ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

(హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

రామంతాపూర్ భగయత్ కాలనీల అభివృద్ధికి తోడ్పడుతున్నటువంటి జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తన జన్మదిన సందర్భంగా ఘనంగా రామంతాపూర్ భగయత్ లోని వెంకట సాయి నగర్,సాయి కృష్ణా నగర్ , బాలకృష్ణ నగర్, కమిటీ సభ్యులు కాలనీలో జన్మదిన వేడుకను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్ గోవింద్, అశోక్,రమేష్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, నవీన్, పరశురాం, కృష్ణ, స్వామి, బాలకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొలిచెలమస్వామి, నరసింహారెడ్డి, అడ్వకేట్ కృష్ణయ్య, రాములు, సాయి కృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రఫిక్, రాజు చారి,నరసింహ, చారి, జలీల్ తదితరులు పాల్గొన్నారు





# గ్రామ సేవలో ఎప్పుడు ముందు ఉంటా -

## మీ ధోని నాయక్

### కారేపల్లి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ

**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం తెలుగు వెలుగు ప్రతినిధి**



గౌరవ వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు తో మా టీమ్ ప్రజల ఆశీషులకు వస్తున్నాం ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు అందించండి ఎలాంటి రాజకీయ పదవులు లేకుండా స్వచ్ఛందంగా గత దశబ్ద కాలం గా గ్రామం లోని అనేక రకాలుగా ప్రజలకు సహాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం లో భాగం అయ్యి గౌరవ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులతో విధేయుడిగా ఉంటూ గ్రామ సమస్య లను ఎప్పటికి అప్పుడు అధికారులతో సమన్వయము చేసుకుంటూ పరిష్కారం చేస్తూ ప్రజల సేవ లో భాగం అయ్యి ప్రజలకోసం పోరాడుతున్న, గ్రామం లో సింగరేణి సంస్థ లో అనేకమంది కంట్రక్ట్ బేసిక్ ఉద్యోగం వచ్చేలా కృషి చేశాను. సింగరేణి సంస్థ ద్వారా గ్రామం లోని మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ, మరియు కుట్టుమిషన్ ఇప్పించడం, గ్రామం నుండి ఇల్లందు వెళ్ళడానికి బైపాస్ మట్టి రోడ్ ఏర్పాటు కు కృషి చేశాను, గ్రామం లో అనేకమంది కి కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫుడ్ రావడానికి కృషి చేశాను, వైరా శాసన సభ్యులు సహకారం తో %జజ% రోడ్ మంజురు కి కృషి చేశాను. గ్రామం లో చరిత్ర లో ఎవ్వరు చేయని విధంగా సుమారు 10 లక్షల వ్యయం తో సోలార్ లైట్ ఏర్పాటు చేయడానికి కృషి చేశాను. దేవాలయలకు సౌండ్ సిస్టం, గ్రామం లోని పేదలకు సహాయ సహకారాలు అందించాను. అనేకమంది కి లేబర్ కార్డు చేయించడం చేశాను. వరదల సమయం లో గ్రామం లో మా టీమ్ సహకారం తో సొంత వ్యయం తో %జీజదీ% తో మరమ్మత్తు లు చేసి సహాయం చేసాము. గ్రామం లో ఎవ్వరు ఎప్పుడు ఎలాంటి సహాయం అడిగిన నేను ఉన్న అంటూ ముందు వచ్చి చేశాను. ఇప్పటికి గౌరవ వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ గారు,గౌరవ రాష్ట్ర మంత్రి పొంగులేటి ఆశీస్సులు తో ఇంకా గ్రామం అభివృద్ధి కి కూటమిగా వస్తున్నా నలుగురు కి సహాయం చేసే వారికీ మద్దతూ గా ఉంటే ఇంకా అభివృద్ధి చెడ్డదానికి అవకాశం వస్తుంది గ్రామం అభివృద్ధి చేసే వారికీ మద్దతుగా ఉందాం, గౌరవ శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రి ఆశీస్సులు తో సింగరేణి సంస్థ రోవో మినరల్ వాటర్ ప్లాంట్ సింగరేణి సంస్థ నుండి మంజూరు చేయించాను ఇంకా సర్పంచ్ పదవి ఉంటే నా తహతకు మించి గ్రామ అభివృద్ధి చేస్తాను

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

## సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కిలా వరంగల్ మండల్ ఉర్సు గుట్ట సర్వేనెంబర్ 355 లో సుమారు 29 ఎకరాలు కలదు కానీ ఇట్టి భూమిని కొందరు భూ కబ్జాదారులు రియాల్టర్లు వ్యాపారవేత్తలు కబ్జా చేశారని సిపిఐ పార్టీ దృష్టికి రాగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి ఇట్టి స్థలమును పరిశీలించి వారు మాట్లాడుతూ ఉర్సు గుట్ట భూమిని కబ్జాదారుల నుండి కాపాడి పేద ప్రజలకు పంచాలని పిలుపునివ్వడమైనది లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచిపెడతామని తెలియజేయడమైనది పాల్గొన్న సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిలు షేక్ బాష్మియా, పనాస ప్రసాద్ మరియు రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మరియు తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ ఏఐటియూసి వరంగల్ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్ మరియు వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ ,అక్బర్ పాషా తదితరులు



# గౌరాపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం సహకారంతో.

**కొడిమ్యాల:డిసెంబర్ 22(తెలుగు వెలుగు).**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారము రోజున కొడిమ్యాల మండలం గౌరాపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్,బీపీ,2 డికో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ శిభిరానికి ముఖ్య అతిధిగా జీవన్(ఏఎంసి వైస్ చైర్మన్ మాల్యాల),చిలివేరి నారాయణ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,బండ భాస్కర్ రెడ్డి,బండ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్,గుండ అంజయ్య,మ్యాక రమేష్,మ్యాక రవీందర్,మ్యాక శ్రీను,జి నాగభూషణం,కడారి మధు, చిరంజీవి,శేఖర్,తిరుపతి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.






# జీసెస్ ప్రబోధించిన ప్రేమ దయ కరుణ అందరూ అలవర్చుకోవాలి..

## సెయింట్ పాల్స్ స్కూల్ లో గ్రాండ్ క్రిస్మస్ గాల వేడుకలు

### ఎమ్మెల్యే,మేయర్,జిల్లా అధ్యక్షురాలు,పాస్టర్స్...

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ జిల్లా సెయింట్ పాల్స్ స్కూల్ గ్రౌండ్లో శనివారం రోజున మోసెస్ సునీత ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ గాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ -సంపత్ ,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ,జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ కార్పొరేటర్ తోట వెంకన్న ,ఓరుగల్లు పిటాధిపతి ఉడుముల బాల,పాల్ సన్,శ్రవణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు పాస్టర్స్ మాట్లాడుతూ. జీసస్ ప్రబోధించిన ప్రేమ,దయ,కరుణ అందరూ అలవర్చుకోవాలి పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాకను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు..తనకు గ్రాండ్ క్రిస్మస్ గాల వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.క్రిస్మస్ అంటే ప్రేమ, దయ,కరుణ అని అన్నారు. . మనమేంటో ఇతరులకు తెలియజెప్పడం. ప్రతిఒక్కరి పట్ల ప్రేమ,శాంతిని కలిగి ఉండాలని జీసస్ బోధించారని వివరించారు. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకున్నానని ,. ఎన్ని ఓటములు ఎదురైనా మనోధైర్యాన్ని కోల్పోకూడదని అన్నారు.వైఫల్యం విజయానికి సోపానమని అందుకు తానే ఉదాహరణ అని తెలిపారు. . దేవుడు మనకు అనేక



పరీక్షలు పెడతాడని,వాటన్నింటిని కృషి, పట్టుదల,కఠోర శ్రమతో వాటిని అధిగమించాలన్నారు..దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, ప్రభుత్వం తో పోటీ పడి దేశానికి విద్యాను,వైద్యాన్ని క్రిస్టియన్ సంస్థలు అందించాయని కొనియాడారు. నేటికి పలు సంస్థలు ప్రభుత్వానికంటే మెరుగ్గా సేవలు అందిస్తున్నాయని, తండాలు,అటవీ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ,ఆరోగ్య తెలంగాణను క్రైస్తవ సంఘాలు కాపాడుతున్నాయని ఎమ్మెల్యే కొనియాడారు.అలాగే దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు.సెయింట్ పాల్స్ స్కూల్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకులు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. ముందుకు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిధిలకు ఘనస్వాగతం పలికారు.ప్రార్ధనా గీతంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఎమ్మెల్యే కి మరియు పాస్టర్స్ కి మోసెస్ సునీత ఆనంద్ శాలువాతో సత్కరించారు.

# 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలి...

## .ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి.అబ్దుల్లా...

**తెలుగు వెలుగు .ప్రతినిధి రాయికల్. డిసెంబర్ 22**

భాషాపండితుల పై 2005 లో ఆనాటి ప్రభుత్వం తీసుకవచ్చిన 1/2005 ఆక్ట్ ను రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి స్కూల్ అసిస్టెంట్ హెూదా ను వర్తింపజేషి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా అన్నారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రము లో గల జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ ను స్వగృహంలో కలిసిన సమావేశం లో యం.డి. అబ్దుల్లా మాట్లాడుతూ 24 సంవత్సరా సర్వీసు చేసుకున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హెూదా కల్పించాలని దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని అన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన సుమారుగా 650 మంది భాషాపండితులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. 1927 ఏర్పడిన రాష్ట్రంలోనే అత్యంత సీనియన్ ఉపాధ్యాయ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు కు ప్రభుత్వ గుర్తింపు హెూదా కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశ పెట్టి ప్రాథమిక పాఠశాల ల్లో తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధి వంగపల్లి సంపత్ కుమార్, ప్రాథమిక సభ్యులు వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్టేడియంలో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి, డిసెంబర్ 22 :**

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ స్టేడియంలో, కలెక్టరేట్ కార్యాలయంలో నూ ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ స్టేడియంలో వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి, జిల్లా పర్యాటకశాఖ అధికారి ఖాసీం బేగ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి/ పర్యాటకశాఖ అధికారి (ఇంచార్జ్ ) ఖాసీం బేగ్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# యువత రాజకీయాల్లో రాణించాలి

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నర్సంపేటలో బిజెపి చేన్నరావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ ఆధ్వర్యంలో చెరువుకొమ్ము తండ, ఎల్లాయిగూడెం నుండి యువకులు పాల్తీయ శశిందర్, భూక్యా రాజు, జరుపుల రవి మరియు బోడ శ్రీనివాస్ గార్లు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. యువత కూడా రాజకీయాల్లో రాణించాలని తెలియజేశారు, రాజకీయాల్లో యువతకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున యువతకే పెద్ద ప్రాధాన్యత వేసి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువమోర్చా నాయకులు అబ్బరబోయిన రాజు, భూక్య సుధాకర్, పడిదం హరికృష్ణ, రాజ్ గోపాల్ యువమోర్చా నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసరస్వతీ శిశుమందిర్ సదాశివపేట పాఠశాల

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

శ్రీసరస్వతీ' శిశురుందిర్- నిజాంపూర్ రోడ్ సదాశివపేట పాఠశాలలో శ్రీనివాస రామానుజం జన్మదినం పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకట రమణ రాజు( ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్లం ఉపాధ్యాయులు)గారు శ్రీ శంకర్ రావ్ సార్ గారు (రిటైర్డ్ టీచర్) వచ్చి కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్య క్రమం సంధర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శనలు ఆట పాట పోటీ ద్వారా చక్కగా నిర్వహించారు. సంబందించి వివిధ రకాల ఆటలు ఆడగలారు. పాఠశాల వారిగా మరియు తరగతుల వారిగా క్విజ్ పోట నిరాహించడం జరిగింది చతుర్వధ ప్రక్రిమలకు సంబంధించిన వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగిది. ప్రీప్రైమలి విదాభిర్థులు కూడ వివిధరకాల ఆటల్లో ఆనందంగాణ పాల్గొన్నారు.ఈ కార్య క్రుమాన్ని ఉద్దేశించి వెంకట రమణ రాజుగారు శ్రీనివాస రామానుజం. జీవిత చరిత్ర గురించి వివరించాలి. విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి వారిని ప్రశంశించారు. శంకర్ రావు గారు కూడ గణితం లేని జీవితంలేదని ప్రతి పనిలో కూడ గణితం వస్తుంటుంది అని వివరించారు. పాఠశాలకి విచ్చేసిన పెద్దలను శాలువాలతో ప్రధారాచార్యులు శ్రీ సంగమేశ్వర్ గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, మాతాజీలు. మరియు పాఠశాల ప్రధానా చార్యులు శ్రీ తమ్మళి సంగమేశ్వరరు పాల్గోని విజయ వంతం చేశారు..





తెలుగు-వెలుగు



# యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం

### ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22**

యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, అశాంతికి సుక్రీస్తు పరిష్కర మార్గం చూపించార న్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటాలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఆమె పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ.రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,సులోచన-శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్, నోముల అనిల్, అంతగిరి వినయ్ కుమార్ తోపాటు పలువురు రెవెన్యూ,పోలీసు అధికారులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్ లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖాఆశీర్వాదం తదితరులు అతిథులను సన్మానించారు.ఈ వేడుకల్లో సెయింట్ ఆల్ సెయిన్స్ చర్చ్ సీఎస్ఐ వారి ఆధ్వర్యంలో సండే స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటలు, యువతీ యువకులు పాడిన గీతాలు అలరించాయి.




# ఆలయ అభివృద్ధి దాతల శిలాఫలకం ప్రారంభించిన అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని హెచ్ఎంటి హిల్స్ కాలనీ లో గల శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధికి ఒక లక్ష ఆ పైన విరాళం ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకంపై లిఖించడమైనది. అట్టి శిలాఫలకం ను హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటి హిల్స్ కాలనీ లో గల శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధికి గాను ఒక లక్ష ఆ పైన విరాళం ఇచ్చిన 51 మంది దాతలను సన్మానించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , దేవాలయం అభివృద్ధికి పాటుపడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ఆ శ్రీరాముడి దయ వలన అంతా మంచే జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు అధ్యాత్మికతను అలవర్చుకోవాలని, సమాజ హితం సమాజ సేవ కోసం ఎంతో కొంత దాతృత్వం చేయాలని, అభగవంతుడి సేవలోతరించాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఘట్టమనేని వెంకటేశ్వరరావు ,ప్రసాద్, హెచ్ఎంటి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ మూర్తి, సెక్రెటరీ గోపీ చంద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి:

### ప్రిన్సిపల్ శోభారాణి

**తెలుగు వెలుగు డిసెంబర్22 శంకర్‌పల్లి**



తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కాలేజ్ శంకరపల్లిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆన్లైన్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. జనవరి 6వ తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.ఆరవ తరగతిలో చేరే వారు కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు ఏడు నుంచి పది తరగతుల్లోని ఖాళీ సీట్ల ప్రకారంగా ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం %ష్ట్రజూజూ:ŋ/వశ్రీఖఅస్త్రుఋఋఎం.ఎస్త్రస్త్ర. స్త్రశీజ% ఇం వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ చేసుకోవాలని, జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అప్లై చేసుకోవాలన్నారు. ప్రవేశాల కోసం ఓసి విద్యార్థులు రూ.200 బీసి, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు రూ. 125 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రాత పరీక్ష 13 ఏప్రిల్ 2025 జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా టిఆర్ఎస్ నేత అరవింద్ పుట్టినరోజు వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు అరవింద్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అరవింద్ పుట్టిన రోజు సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు తన కార్యాలయంలో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయి గౌడ్, రాజు, ప్రభాకర్, నర్సింహా, రవి, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జనగామలో జరిగే టీఆర్ఆర్ఎస్ 3వ మహాసభలను జయప్రదం చేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిది కరీంనగర్ డిసెంబర్ 22**

ఈనెల 29న నిర్వహించనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టిఆర్ఆర్ఎస్ )రాష్ట్ర స్థాయి 3వ మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు పొన్న రమేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర 3వ మహాసభ గోడ పత్రికలు ఆవిష్కరణకు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు, ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు..కార్యక్రమంలో సత్యనారాయణ , ఉపేందర్ , రాజశేఖర్ , బిక్షపతి, చిన్న రమేష్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.



# షంషీగూడలో సెమీ క్రిస్మస్ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా లోని గ్రేట్ గాడ్ టెంపుల్ చర్చ్ వారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెంకటరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు..

### ఆకట్టుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్ లు..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని సంస్కార విద్యాలయం.. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో ఆదివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులకు నిర్వహించే ప్రశ్న పత్రాలను మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో పాటు పలువురు చేతుల మీదుగా ఆవిష్కరించారు.. సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు గణిత శాస్త్రం పై ఎగ్స్ బిట్ లు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.. విద్యార్థులు గణిత శాస్త్రంలో రాణించాలని.. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని పలువురు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. మాజీ ఎంపీటీసీలు సుభాష్ గౌడ్.. రాజేశ్వర్.. నాయకులు రాయిని మధు.. దానం పల్లి నారా గౌడ్ . విగ్రా0 రాజన్ గౌడ్. దాచా సంగమేశ్వర్ పెరుమాండ్లు గౌడ్ . రాజశేఖరరెడ్డి.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరప్ప సీతారామారావు.. జైహింద్ రెడ్డి.. విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన

### తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22**

కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు.హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు.ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రభుత్వ మైనార్టీ హాస్టల్ లో విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకుని హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

### జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు డీసీఎంస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు:-**

జహీరాబాద్ నియోజకవర్గములోని బూచినెల్లి వద్ద ప్రభుత్వ మైనార్టీ హాస్టల్ లో శనివారం నాడు రాత్రి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకుని హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసి ప్రమాద వివరాలను ఉపాధ్యాయులను మరియు విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్న జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ సందర్బంగా శాసన సభ్యులు మానిక్ రావు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఎక్సగ్రెసియా ప్రకటించి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# గడ్డం వెంకట్ స్వామి ( కాక) గారి 10 వ వర్దంతి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22**

పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి గారి 10 వ వర్దంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్ పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య,రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ నగర్ రిజర్వాయర్ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలి..

## నగర మేయర్ వై సునీల్ రావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22**

కరీంనగర్ నగరంలోని లో లెవెల్ పరిధిలోని 33వ డివిజన్ భగత్ నగర్ రిజర్వాయర్ లో జరుగుతున్న 600 ఎంఎం డయా పైపులైను మరమ్మత్తు పనులను ఆదివారం నగర మేయర్ వై.సునీల్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ...మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.తాగునీటి సరఫరాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఏఈ గట్టు స్వామి, లైన్ మెన్ కాశీనాథ్, ఎండి అస్గర్,కాలనీవాసులు పాల్గొన్నారు.





# గడ్డం వెంకటస్వామి (కాక) 10వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కేంద్ర మాజీ మంత్రివర్యులు పేదల పెన్నిధి రాజకీయ దురంధరుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు గుడిసెల వెంకటస్వామిగా పేరుగాంచిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాక) 10వ వర్ధింతి సందర్భంగా ట్యాంక్బండ్ మీద ఉన్న ఆయన విగ్రహానికి వారి కుమారుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి పేద ప్రజలకు ఆయన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కాక వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత. ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం అందించిన త్యాగాలు, మరియు నాయకత్వం ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల వెంకటస్వామి పేరుగాంచి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమంగా వారి అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ తనదైన శైలిలో పేద ప్రజలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లిన గొప్ప మహనీయుడు కాక వెంకటస్వామి ఆ మహనీయుని 10వ వర్ధంతి సందర్భంగా, వారి సేవలను స్మరించి, వారి ఆదర్శాలను నూతన తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత. సర్వజన హితం కోసం వారు చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం...వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనసాగించడం నిజమైన ఘన నివాళిగా మారుతుంది. కాకా జీవితం మరియు మీ ఆశయాలు ఎల్లప్పుడూ ప్రజలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.





# సేవా భావంతో ముందుకెళ్తున్న యల్ వి

## పేద ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతున్న జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు

## సమాజ హితం పర్యావరణం కోసం పాటుపడుతున్న వైనం

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బూర్గంపాడు మండలం, అంజనాపురం గ్రామానికి చెందిన లకావత్ తార్యా, సోన, దంప తులకు 2వ సంతానమైన లకావత్ వెంకటేశ్వర్లు 1 నుండి 5వతరగతి వరకు ప్రాథమిక విద్య అంజనాపురంలోనే కొనసాగినారు. 6 నుండి 10వ తరగతి వరకు పాల్వంచ మండలం, కిన్నెరసాని రెసిడెన్సియల్ స్కూలు నందు విద్యాభ్యాసం చేసినారు. ఇంటర్మీడి యట్ బూర్గంపాడు మండలం, క్రిష్ణాసాగర్ చదివినారు. భద్రాచలం నందు ఐటిఐ లో కోర్సును పూర్తి చేశారు. ఉన్నత విద్య, డిగ్రీ మరియు పి.జి. ను పాల్వంచలో పూర్తి చేయడం జరిగింది. విద్యార్థి దశ నుండి వివిధ స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఇప్పటి వరకు సుమారు ఒక పదమూడు సార్లు రక్త దానం చేసినారు. మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ గ్రీన్ భద్రాద్రి పి.ఆర్.ఓగా, కోశాధికారిగా రోటరీ క్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యాక్రమాలలో ముందుంటూ భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీలో లైవ్ మెంబరుగా కొనసాగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నిరుపేదలకు అన్నదానం చేయుట, పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుట, కరోనా సమయంలో ప్రపంచ దేశాలు మొత్తం అతలాకుతలం అయిన సమయంలో తనకున్న పరిధిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించినారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, మాస్కులు, కూరగాయలు, పంచి మరియు వారిలో మనోధైర్యం నింపి వారి అండగా నిల బడినారు. ఎలాంటి రాజకీయ నేపద్యం లేని కుటుంబా నుండి బయటికి వచ్చి బి.ఈడి ని యోగి వేమన యూనివర్సిటీ ద్వారా పట్టా పొంది యున్నారు. విద్యార్థి దశ చదువుకునే రోజుల్లోనే యన్.యస్.యు.ఐ విద్యార్థి సంఘంబాట పట్టినాడు. ఆనాడే స్కూళ్ళలో, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత లకావత్ వెంకటేశ్వర్లుకే దక్కింది. ఒక సాదారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఒక పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేందుకే తన వంతు కృషి చేస్తూ అలుపెరుగని కార్యా దక్షతతో అడుగులు ముందుకు వేస్తున్నాడు. ప్రభుత్వం నుండి సమకూరిన సంక్షేమ వధ కాలు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన అనేక రకాల పథకాలను ప్రజలకు చేరువ అయ్యే టందుకు అధికారులకు సూచనలు, సలహాలు, ఎప్పటి కప్పుడు ఇస్తూ అధికారులకు అందు బాటులో ఉంటూ లోటుపాటులను అందిస్తూ పరిశీలకుడుగా పయణం చేస్తున్నాడు. విద్యా వంతుడు, సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి, ప్రజల్లోను పలుకుబడిఉన్న నేత, ప్రతి మనిషికి ఒక లక్ష్యం అంటూ ఉంటుంది. దానిని చేరుకునేందుకు ఎన్ని ఆటంకాలు ఎదురైన ఎంతటి పోరాటకానికైనా వెనకడుగు వేయకుండా లక్ష్యం వైపు చేరుకోవడమే వారి ద్వేయం. అటువంటి వ్యక్తి లకావత్ వెంకటేశ్వర్లు.ప్రజల బాధలను గుర్తించి వాటి పరిష్కారం కోసం రాజకీయాల్లో అడుగుపెట్టిన మపటం లేని మహా వ్యక్తిగా అందరు పట్ల సంస్కారం చూపుతూ ప్రజల్లో తలెత్తే సమస్యలను పరిష్కారాన్ని మార్గం వెతుక్కుంటూ కష్టాన్ని నమ్ముకొని ఏదైనా పని ఇష్టంగా చేపడతారు. అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మరియు నేతల మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ తాను అనుకున్న పనులను సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతారు. లకావత్ వెంకటేశ్వర్లు పయనం వెనుక తన సహ ధర్మ చారి దుర్గ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. భర్తకు తగ్గ భార్యగా, ఇద్దరు పిల్లలు ఇల్లు, పిల్లల యోగక్షేమాలు అన్నీ తానే చూసుకుంటూ, ముందుకు సాగుతూ ఆమె సహకారం మరువలేనిది అని ఆయన తెలియజేశారు. ప్రజాదేవన ఉంటే రాబోయే రోజుల్లో మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు శ్రీకారం చుడతానని తెలిపారు.2008 నుండీ 2016 వరకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేసినారు, 2000 నుండి 2003 వరకు తెలంగాణ గిరిజన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు, 2003 నుండి



2005 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 2006 నుండి 2008 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. 2010 నుండి 2013 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. 2013 నుండి 2016 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. 2020 నుండి 2023 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ మెంబర్ గా సేవలందించారు. 2023 నుండి 2024 వరకు భద్రాచలం నియోజకవర్గం ఆత్మ కమిటీ ఛైర్మెన్ గా కొనసాగారు, 2024 నుండి ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా కొనసాగుతున్నారు..ప్రజా సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారు.పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళ తప్ప అనే నినాదాన్ని నమ్ముకున్న వ్యక్తి అవసరమైతే పోరాటాలే శరణ్యమనుకుంటాడు.విద్యార్థి దశ నుండి ప్రజలు పడే కష్టాలను కళ్ళారా చూసి ఆ కష్టాలను తీర్చాలనే ఆలోచనతో పయనిస్తూ వున్నాడు.సిద్ధాంతాలను వదులుకోలేక, చదువులు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమమే శాశ్వతమని తలచి కలిసి పోరాటానికి సిద్ధమైనాడు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రశ్నించేవాడు పోరాటాల ప్రతిమను తెలిపి ప్రజల్లో సరికొత్త చైతన్యం తీసుకురావడానికి ముందు వరుసలో ఉండేవారు.పనిలో కార్యదీక్షతతో క్రమ శిక్షణకు మారుపేరుగా, నిబద్ధతకు నిలువుటద్దం, పనిలో అంకిత భావంతో పయనించేవారు.తను చేపట్టిన బాధ్యతను నిస్పాక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు మెచ్చుకున్నా, మరికొందరు. నొచ్చుకున్నా అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధనతో ముందుకు నడిచే తత్వంవిద్యార్థి దశలో తాను ఎన్.సి.సి. క్యాడెట్గా ఉండేవాడినని, క్రమ శిక్షణ, నాయకత్వం లక్షణాలు సేవా బావాన్ని ఆ రోజుల్లోనే అలవర్చుకున్నాడు. విద్యార్థి దశలోనే సమస్యలపై పెద్దలను సైతం దిక్కరించి పోరాటానికి సిద్ధపడేవాడు. తప్పుచేసే వారికి శిక్షపడేలా పోరాటం సైతం చేసేవారు.ఏ సమస్య ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిచేవాడు. ఎంతో ప్రజాధారణ పొంది చెరగని ముద్ర వేసినారు. పేదవాడికి నిలువ నీడ కోసం ఎందరో అధికారుల ఎదుట నినాదిస్తూ తన సత్తా సాటుతూ ముందుకు పోయేవాడు.పేద ప్రజల కన్నీళ్ళు తుడుస్తూ ముందుకు సాగేవారు. అలుపెరగని బాటసారి తానుండే సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రజల కోసం ప్రత్యే రాష్ట్రం కావాలని ఆనాడు రాష్ట్రం కావాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమ పార్టీలో 2003 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమంలో కొనసాగారు. ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి ముందుకు సాగినారు.సమాజం హితం కోరి, నిస్వార్ధ సేవకు నిదర్శనంగా బాసటగా నిలిచి అనేక మైలు రాయి దాటినారు.పేదవారి సమస్యలు పరిష్కరించే లకావత్ వెంకటేశ్వర్లు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అందుకోవాలని, ఇంకా ఎన్నో పేదవారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని జిల్లా లోని ప్రజలందరూ కోరుతున్నారు.

# సంస్కృతిక స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి

**ఖమ్మం,తెలుగు వెలుగు ప్రతినిధి**

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడి 50 ఏండ్ల స్వర్ణోత్సవ సభలను, ప్రదర్శనను జయప్రదం చేయండి. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడి50 ఏండ్లు అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో డిసెంబర్ 31వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాలరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు యోగానందం, కార్యదర్శి కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ తెలిపారు. డిసెంబర్ 22వ తేదీన ఆదివారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశం ఆరెంపల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్,యోగానందం ముత్యాలరావు హాజరై ప్రసంగిస్తూ, వైరా పట్నంలో భారీగా కళాకారులతో ప్రదర్శన నిర్వహిస్తామని, అనంతరం గాంధీ సెంటర్లో, పాత బస్టాండ్ సెంటర్ లో కళాకారులతో ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. 1975లో అత్యవసర పరిస్థితి కాలంలో, హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్యు నిర్మాత, ఇంజనీరింగ్ విద్యార్థి అమరుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,చలపతి రావు కానూరి వెంకటేశ్వరరావు,కాశీ పతి,లలిత, గీత, అంబిక నాయకత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆవిర్భవించిందని, నాటినుండి నేటి వరకు వేలాదిమంది కళాకారులు ఆ సంఘంలో పనిచేశారని, 50 సంవత్సరాల కాలంలో అనేక రుగ్మతల పైన కళారూపాలు రూపొందించి, సాంస్కృతిక పోరాటాలు నిర్వహించిందని వారు తెలిపారు. ఎందరో కళాకారులు అమరులైనారని వారు తెలిపారు. కల కల కోసం కాదు కల ప్రజల కోసమని కత్తి కలం పట్టి శ్రీకాకుళం ఉద్యమంలో సుబ్బారావు పాణిగ్రహి, చినబాబు,



గోదావరి లోయ రైతాంగ పోరాటంలో అరుణోదయ రామారావులాంటి కళాకారులు తమ జీవితాలను ప్రజల కోసం అంకితం చేసి, పోరాడారని వారి ఆశయ బాటలో నేటి కళాకారులు పయనించాలని సమాజ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కనుక, వైరాలో జరుగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభలకు ఆర్థికంగా హార్దికంగా సహకరించి జయప్రదానికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కత్తుల మల్లయ్య,మహంకాళి వెంకన్న,కొట్టె సీతారాములు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు, గడ్డం లక్ష్మణ్, ముత్యాల రావు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా.

# గీతా కార్మికున్ని పరామర్శించిన

## రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన ముత్యం యాకాంబరం గౌడ్ ఇటీవల నల్లబెల్లి గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కి గీస్తున్న సమయంలో కాలుజారి పడగా వెంటనే ఎంజీఎం హాస్పటల్ వరంగల్ కు తరలించినారు. అతని రెండు చేతులు పూర్తిగా విరిగి నరాలు తెగినాయి. అదేవిధంగా చాతి భాగంలో తీవ్రమైన దెబ్బలు తలగడం జరిగినది. ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ హాస్పిటల్కు వెల్లి పరామర్శించినారు. వీరికి కాంగ్రెస్ కాంగ్రెస్ పాడి కార్పొరేషన్ నుండి వచ్చే తక్షణ ఆర్థిక సాయం 15 వేల రూపాయలు వెంటనే ఇచ్చే విధంగా మరియు పూర్తి వికలాంగుడు అయినందున ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల ఎక్సిగ్రేషియా ను వెంటనే ఇప్పిచ్చే విధంగా చూడగలమని హామీ ఇచ్చినారు.



# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి... బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆర్థికంగా ఆదుకుంటుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన మంజుల అనారోగ్య కారణాల వల్ల హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయానికి వచ్చి సంప్రదించగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చెపించగా మంజులకి 33,000/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరు అయినవి. ఆ చెక్కును బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, ప్రవీణ్, మధు, సలీం,రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్

# సూపర్ మోసాల పై కస్టమర్ పిర్యాదు

ఇల్లందు పోలీస్ శాఖ, కంజుమర్ కోర్ట్,ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు

ప్రజారోగ్యం ఎటుపోతే.. మాకేమి మాకు డబ్బే ముఖ్యం అంటున్న సూపర్ మార్కెట్ నిర్వాహకులు

ఏజెన్సీ ప్రజల అమాయకత్వమే ఆసరాగా చేసుకొని లూటీలకు పాల్పడ్తున్న దుర్మార్గపు సూపర్ మార్కెట్ నిర్వాహకులు

పాడైనా తిండి పదార్దాలతో ప్రజల ఆరోగ్యం పాడావుతుంది అని ఆలోచన లేని వ్యాపారాస్తుల లైసెన్స్ రద్దు చెయ్యాలి, వారి సూపర్ మార్కెట్స్ ముసివేయాలి అని ప్రజల నుండి వస్తున్న డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వ్యాపారం చెయ్యాలి కానీ మరి ప్రజల ఆరోగ్యం ఎటుపోతే మాకేమి మాకు డబ్బే ముఖ్యం అనే విధంగా ఉండొద్దు...?వ్యాపారం చెయ్యాలి కానీ మా దగ్గర సరుకులు కొనే వినియోగదారులు వాటిని తినటానికి కొంటున్నారు వారి ఆరోగ్యం కూడ మా బాధ్యత అనుకోవాలి....? వ్యాపారం చెయ్యాలి కానీ నాణ్యమైన వస్తువులు ఇచ్చి వాటికీ తగిన విధంగా డబ్బులు కూడ తీసుకోవాలి...? వ్యాపారం చెయ్యాలి కానీ మేము అమ్మే సరుకు వల్ల సత్ర్పయోజనం, దుష్ప్రయోజనం కూడ గ్రహించాలి...?ప్రస్తుతం ఇల్లందులో సూపర్ మార్కెట్ పేరిట దుకాణలను తెరిచి సూపర్ మోసలకు పాల్పడుతున్నారు కొందరు స్వార్ధం వ్యాపారస్తులు మనం చేస్తున్న వ్యాపారం వల్ల మనం అమ్మే సరుకులు కొని వాటిని ఉపయోగిస్తున్న ప్రజల ఆరోగ్యం అమౌతుంది అని కనీస ఆలోచన లేకుండా డబ్బు సంపాదనే లక్ష్యం చేసుకొని వ్యాపారం నడుపుతున్న తీరు చూసి ప్రజలు ఒక్కసారిగా అవ్వక్కయ్యే పరిస్థితి. సొంత లాభం కోసం నాసిరకం వస్తువులను, ఎక్సపైరి అయిపోయిన వస్తువులు, పురుగులు పట్టిన వస్తువులు ఎంచక్కా ప్యాక్ చేసి అమ్మేస్తున్నారు.కొనుగోలు దారులలో నిరక్షరాష్యత కలిగి ఇల్లందు సూదుర ప్రాంతాల నుండి వచ్చే ఏజెన్సీ ప్రజలు దుకాణానికి వెళ్లిన ప్రతి సారి ఎక్సపైరి డేట్స్, ప్యాకెడ్ ఉన్నా వస్తువులు లోపల పాడైనవా లేకపోతే మంచిగా ఉన్నావా అని గమనించకుండా తీసుకోని వెళ్ళిపోతుంటారు.ఇక ఇదే అదును అనుకుంటున్నా కొంతమంది రాక్షస సంపాదనే ఏకైక లక్ష్య ధోరణి కలిగిన కొంతమంది సూపర్ మోసగాళ్లు ప్రజల్ని నాసిరకం ఎక్సపైరి అయిపోయిన వస్తువులు అంటగట్టి చేయి దులుపుకుంటున్నారు.ఎవరైనా కొంతమంది చదువుకున్న వారు, విఘ్నులు, తెలివిగలవారు పరిశీలించి వస్తువులు కొనే క్రమంలో పాడైనా వస్తువులు, ఎక్సపైరి వస్తువులు, పురుగులు పట్టిన వస్తువులు గమనించి నిర్వాహకులను ప్రశ్నిస్తే రక రకాల కారణాలు చెప్పి నోరు ముయించే ప్రయత్నం చేస్తారు. ఒకవేళ సదరు వినియోగ దారుడు వారు చెప్పిన విధంగా మాట వినకపోతే, వారి దారిలోకి రాకపోతే ని దిక్కున్న చోట చెప్పుకో...? నీకు చేతనైంది చేసుకో...? మా దుకాణానికి వచ్చి మాతో గోడవకు దిగావు, మా పై దౌర్జన్యం చేస్తున్నావ్, మాతో తప్పుగా వ్యవహరించినందుకు నీపై పోలీసులకు కంప్లైంట్ ఇస్తామని బ్లాక్మెయిల్కు దిగితున్నారు.ఇలాంటి సంఘటనలు ఇల్లందులో ఇది వరకు చాలానే జరిగాయి ఇకపోతే ఇలాంటి సంఘటనలు ఎదురైనా సదరు సాధారణ వ్యక్తి ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ఎందుకు వీళ్ళతో నాకు గొడవలు అని మారు మాట్లాడ కుండా అక్కడి నుండి వెళ్లిపోతున్నా సంఘటనలు కోకొల్లలు.న్యాయంగా డబ్బులు తీసుకుంటున్నప్పుడు న్యాయంగా వస్తువులు ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నిస్తున్న ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలువస్తువుకు సరిపడా డబ్బులు సూపర్ మార్కెట్ వారు తీసుకుంటున్నప్పుడు న్యాయంగా వస్తువులు ఇవ్వడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రజల నుండి ఉత్పన్నం అవుతున్న ప్రశ్న రూపాయి తక్కువ ఉంది అంటే ఎవరు వస్తువులు ఇవ్వరు అలాంటిది పూర్తిగా డబ్బులు తీసుకుంటున్నప్పుడు వస్తువులు కూడ వినియోగ దారుడి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపేది ఉండొద్దు కదా. కాబట్టి ఇలా సూపర్ మార్కెట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారి పై ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలకు ఉపక్రమించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వారి లైసెన్స్ రద్దు చేసి, దుకాణాలు మిసివేసి వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల నుండి వస్తున్న డిమాండ్.

**ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ పై వినియోగదారుడి పిర్యాదు**

శుక్రవారం వస్తువులు కొనడానికి శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ కు వెళ్లిన సరదరు వ్యక్తి వస్తువులు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తాను కొనుగోలు చేసిన కొన్ని చిరుధాన్యాలు గమనించగ అందులో పచ్చ బఠాణిలాలో పురుగులు దర్శనం ఇచ్చాయి.తిరిగి ఊరి నుండి ఇల్లందు వచ్చి సూపర్ మార్కెట్ నిర్వాహకులను నిలదీషారు. సదరు వ్యక్తి ఈ పచ్చ బఠాణిలలో పురుగులు



ఉన్నాయి డబ్బులు పూర్తిగా తీసుకుంటున్నప్పుడు సరైన వస్తువులు ఇవ్వొచ్చు అని నిర్వాహకులను అడగ్గా చలి కాలం కదా పురుగులు ఉండటం సహజం అని సమాధానం ఇచ్చారు. ఇవి చూసుకోవాల్సిన బాధ్యత ఎవరిదీ ఇలా కస్టమర్ల్ను మోసం చెయ్యడం సబబు కాదని అడిగిన సదరు వ్యక్తికీ మా దగ్గర ఇలాంటి వస్తువులే ఉంటాయి నీకు దిక్కున్న చోట చెప్పుకో, ఎం చేస్తావో చేసుకో అని దురుసుగా సమాదానం వచ్చింది.ఈ సంఘటనతో అవ్వాకైనా సదరు కస్టమర్ ఈ సంఘటన గురించి విలేకరులకు వివరించి పత్రికలో ప్రచురించి ప్రజలను అప్రమత్తం చేసే పని చేశారు మరుసటి రోజు పత్రికల్లో కథనాలు వచ్చిన విషయాన్నీ గ్రహించిన సదరు సూపర్ మోసగాళ్లు (సూపర్ మార్కెట్) నిర్వాహకులు సదరు వ్యక్తి పై కేసులు వేస్తాం అని బ్లాక్మెయిల్ కు పాల్పడ్డారు. డబ్బులు తీసుకోని సరైన వస్తువులు ఇవ్వకపోగా చివరికి తన మీదే కేసులు వేస్తా మన్న నిర్వాహకుల పై వినియోగదారుడు ఇల్లందు పోలీసులకు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు మరియు కంజుమర్ కోర్ట్ను ఆశ్రయించి పిర్యాదు చేయడం జరిగింది.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటి కాలిపై నిలబడి నిరసన

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 22**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం 13వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న సమ్మె శిబిరంలో ఆటపాటలతో ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఒంటి కాళీ పై నిలబడి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు హామీ ఇచ్చి ఏడాది దాటిన ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే తమను క్రమబద్ధీకరణ చేసి, పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.




## కాగజ్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 22**

కాగజ్ నగర్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కారంతో భోజనం పెట్టిన సంఘటనపై సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము మెనూ ఛార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు కారంతో భోజనం పెట్టడం దురదృష్టకరం అన్నారు. విద్యార్థులకు కారంతో భోజనం పెట్టిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో గుణాత్మకమైన విద్య అందడం అటుంచి కనీసం పరిశుభ్రమైన వాతావరణం కూడా లేని దుస్థితి నెలకొన్నది. పేద విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన పౌష్టికాహారం అందించాల్సిన ఆశ్రమ పాఠశాలలు అధ్వానంగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు.



## రాయికల్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు...

**. తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ .డిసెంబర్ 22.**

రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం రాత్రి అయ్యప్ప ఉత్తరా నక్షత్ర ఆరాధన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.. అయ్యప్ప దీక్షపరులు భజనలు చేశారు ..ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటీ సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, గురుస్వామి తదితరులు ఉన్నారు



## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 22**

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కుమారుడు సాయినాథ్ వివాహము ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ వేడుకకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మరియు బిజెపి మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ హాజరు అయివధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సిర్పూర్ నియోజకవర్గం మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పెళ్లి వేడుకకు తరలి వెళ్లారు.



## శ్రీ కేతిక సంగమేశ్వర దేవస్థానంఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నూతనంగా నియామకమైన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఘనంగా సన్మాం

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నూతనంగా నియామకమైనటువంటి శ్రీ శివ రుద్రప్ప గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సదాశివపేట వీరశైవ లింగాయత్ కార్నిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు పాటిల్, అరుణ్ కుమార్, భీంరావు తదితరులు పాల్గొన్నారు





## కీర్తి కోసం పని చేయలేదు భావితరాల భవిష్యత్తు కోసం విద్యను అగ్రభాగంలో నిలిపాను

### డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 22 తెలుగు వెలుగు న్యూస్**

రాణీ లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కాలేజీలో చేరిన చదవక పోయినా ఈ కళాశాలలో అత్యంత అనుబంధం ఉందని అన్నారు.నేను చదువుకొనే రోజులలో మా మామయ్య మాజీ ఎం.ఎల్.ఏ డాక్టర్ బాలకిష్టయ్యా ఈ కళాశాల ప్రభుత్వపరంగా చేయడానికి విశేష కృషి చేశారని అన్నారు.వనపర్తి నియోజక వర్గాన్ని విద్యలో అగ్రభాగాన నిలపడానికి చిన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి నేను పోటీపడి పనిచేశామని అన్నారు.డాక్టర్.బాలకిష్టయ్య మౌలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు తాము ముందుకు తీసుకెళ్లామని అన్నారు. నా హయాములో మంజూరు అయిన బి.సి మహిళా కళాశాల జె.ఎన్.టి.యు కళాశాల నిర్మాణాల కోసం మౌలిక వసతుల కల్పన కోసం చిన్నారెడ్డి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాణీలక్ష్మీదేవమ్మ కళాశాల ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని దానికి కొనసాగింపుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేద్దామనీ కోరారు. ఆహ్వాన కమిటీ నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించింది నిరంజన్ రెడ్డి వాకిటి.శ్రీధర్ నందిమల్ల అశోక్,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.






## అస్త్ర కన్వెన్షన్ సెంటర్ "ది కాప్ కెఫె" లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 22**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫె లను ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ప్రారంభించారు.కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫెలు అధికారులకు,సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు.ఈ హాలును సిబ్బంది యొక్క కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. సోమవారం నుండి ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ ,కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






# అంబేద్కర్ వర్సిటీ పాత విద్యార్థుల ఫీజు చెల్లింపునకు అవకాశం

**ఈనెల 30వ తేదీలోపు చెల్లించాలి**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకాంబరం**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 22**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2015, 2016 లేదా అంతకు ముందు అడ్మిషన్ తీసుకున్న మరియు పరీక్షలో ఫెయిల్ అయిన పూర్వ నాన్ సెమిస్టర్ విద్యార్థులు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజును ఈనెల 30వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా చెల్లించాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ ఏకాంబరం ఒక ప్రకటనలో తెలిపారు. 500 రూపాయల అపరాధ రుసుముతో జనవరి 4వ తేదీ వరకు చెల్లించవచ్చుని సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజును అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కోఆర్డినేటర్ సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. వివరాలకు ఈ క్రింది మొబైల్ నెంబర్లు 9959269975, 9640279766 లలో సంప్రదించగలరని సూచించారు.




# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం194 మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.వచ్చే ఏడాది జనవరి 6 నుంచి ఆన్‌లైన్ దరఖా స్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ మేరకు పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది.వివరణాత్మక నోటిఫికేషన్ రేపు సోమవారం జారీ చేస్తామని మోడల్ స్కూల్ అదనపు సంచాలకుడు శ్రీనివాసాచారి తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.6వ తరగతిలో అన్నీ సీట్లకు ప్రవేశాలు ఉంటాయని, ఏడు నుంచి పదో తరగతి వరకు మాత్రం ఆయా స్కూళ్లలోని ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తామని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూ ఎస్ కేటగిరీ విద్యార్థులు రూ.125, ఓసీలు రూ.200 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించి, అప్లై చేసుకోవ చ్చని వివరించారు.ఆసక్తి కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు...



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం కాదు అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో రావుల చంద్రశేఖర్ రెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 22 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి రాణీ లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలు వేలాది మంది పూర్వ విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ 50 ఎండ్లలో చదువుకున్న విద్యార్థులు ఒకచోట కలుసుకొని ఆత్మీయత,అనురాగలతో గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఈ ప్రాంగణం కోలాహలంగా ఉంది అని ఇట్టి సమావేశంలో పాల్గొని మిమ్మలని కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నాతో పాటు మాజీ ఎంఎల్ ఎ లు జయా రాములు,డాక్టర్ బాలకిష్టయ్య,చిన్నారెడ్డి,నిరంజన్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశామని అదేవిధంగా నేటి పాలకులు కూడా అభివృద్ధి చేయాలని కాంక్షించారు. ఇక్కడికి వచ్చిన మీరంతా మంచి మధుర స్మృతులతో తిరిగి వెళ్లాలని అన్నారు. న్యాయవాద వృత్తిలో ఉంటూ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసిన దినాలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు ఆర్.డి.ఓ లక్ష్మినారాయణ,చీర్ల శ్రీనివాసులు గులాం హుస్సేన్, జయంతి,బిఎల్ఎన్ మూర్తి కార్యక్రమ నిర్వాహకులు జి.శ్రీనివాసులు, అర్యభవన్.శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్ ఉన్నారు.





# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రాజురాలు 9 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 22**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 9 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత, అక్రమంగా రవాణా చేసేందుకు నిలువ ఉంచిన 9 క్వింటాల రేషన్ బియ్యాన్ని ఆదివారం ఆసిఫాబాద్ టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామానికి చెందిన బోయిరే వినోద్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం ఉన్నాయన్న పక్కా సమాచారంతో రైడ్ చేసి పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రం అయినా మహారాష్ట్రకు తరలించేందుకు ఉంచారని తెలిపారు. నిజానికి కోటాలో ఇస్తున్న బియ్యం చాలా ఖరీదైనవే. అవి పోషకాలు కలగలిపిన బియ్యం. అందువల్ల అలాంటి బియ్యం వల్ల పేదల ఆరోగ్యం మరింత మెరుగవుతుంది. వారికి పౌష్టికాహారం అందినట్లవుతుంది. అందుకే కేంద్రం, రాష్ట్రాల ప్రభుత్వాలు రేషన్ బియ్యాన్ని ఇచ్చే విషయంలో ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్నాయి. కానీ ప్రజల్లో కొందరి తీరు ప్రభుత్వాలకు షాక్ ఇస్తోంది. ఇచ్చిన బియ్యాన్ని తినట్లేదు. అలాంటివారు ఆ బియ్యాన్ని తీసుకోకుండా ఉంటే, మరొకరికి ఉపయోగపడతాయి కదా అని టాస్క్ ఫోర్స్ అధికారులు అంటున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 22**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల ఆశ్రమా పాఠశాలలో ఆదివారం జాతీయ గణిత దినోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం రామానుజన్ దేశానికి, గణిత శాస్త్రానికి అందించిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడు. ఈయనలోని గణిత పరిశోధనా ప్రవృత్తి ఏకాంతంలోనే ఎక్కువగా అభివృద్ధి చెందింది. తన పరిశోధనలతో అప్పట్లో ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్తలకు దగ్గరవ్వాలని ప్రయత్నించాడు. కానీ ఆ ప్రయత్నాలు చాలా వరకు విఫలమయ్యాయి. ఎందుకంటే రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి, అప్పటి దాకా ఎవరూ పరిచయం చేయనివి, దానికితోడు వాటిని రామానుజన్ సమర్పించిన విధానం కూడా విభిన్నమైనది. అయినా రామానుజన్ తన పట్టు విడవకుండా తన పరిశోధనను అర్థం చేసుకునే శాస్త్రవేత్తలకోసం వెతుకులాట కొనసాగించాడు. 1913లో ఆయన ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పనిచేసే జి. హెచ్. హార్డీ అనే గణిత శాస్త్రవేత్తను ఉత్తరాల ద్వారా సంప్రదించాడు. అతని పనిని చూసి ముగ్ధుడైన హార్డీ రామానుజాన్ని కేంబ్రిడ్జికి ఆహ్వానించాడు. రామానుజన్ ప్రతిపాదించినవి చాలా కీలకమైన సిద్ధాంతాలనీ, కొన్నైతే తాను కనీ వినీ ఎరుగనివని కూడా ఆయన అభిప్రాయపడ్డాడు.



# కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు.ఈ సందర్బంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు.హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి రవాణా చేస్తున్న ఆటో డ్రైవర్ అరెస్ట్ ఆటో సీజ్.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ లో కొనుగోలు చేసి ఆటోలో పెద్దాపురం తరలిస్తున్న ఎండు గంజాయిని అక్కంపేట తోరణం వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఆత్మకూరు సిఐ తెలిపిన వివరాలు ప్రకారం ఆత్మకూరు మండలం అక్కంపేట సమ్మక్క సారలమ్మ తోరణం వద్ద పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వరంగల్ నుంచి పెద్దాపురం కు ఆటోలో గంజాయి తీసుకొని వస్తున్న ఆటో డ్రైవర్ వంశీకృష్ణ పోలీసులను చూసి వెనుకకు తిరిగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఆటోను తనిఖీలు చేయగా అందులో ఒక బ్యాగులో 1100 గ్రాముల ఎండు గంజాయి దాని విలువ 27,500 పోలీసులు స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్ వంశీకృష్ణ విచారించగా వరంగల్లో మహమ్మద్ అసిఫ్ అనే యువకుని దగ్గర కొనుగోలు చేసి పెద్దాపురం కు తరలిస్తున్నట్లు వంశీకృష్ణ పోలీసులు తెలిపారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన వంశీకృష్ణ గత ప్రతి నెల నుండి వరంగల్ లో గంజాయి కొనుగోలు చేసి పెద్దాపురంలో అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఆటోను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్టు. సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. గంజాయి సీజ్ చేసే ముందు అక్కంపేట పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ, ఎస్సై అశోక్, గ్రామస్తుల సమక్షంలో సీజ్ చేశారు. గంజాయిని పట్టుకున్న పోలీసులను సిఐ సంతోష్ కుమార్ అభినందించారు.



# శ్రీ ఆర్యభట్ట స్కూల్ లో మాథ్స్ డే సెలబ్రేషన్:

**తెలుగు వెలుగు డిసెంబర్ 22**

అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్.అని స్కూల్ ప్రిన్సిపల్ బి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జీ రమేష్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు




# మల్లన్నపేట మల్లన్న జాతరలో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను కుటుంబ సభ్యులకు అప్పగించిన

**గొల్లపల్లి పోలీసులు**

**గొల్లపల్లి (తెలుగు వెలుగు )**

జగిత్యాల జిల్లాగొల్లపల్లి మండలం మల్లన్నపేటలో జరుగుతున్న దొంగ మల్లన్న జాతరలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వారి తల్లిదండ్రులకు గొల్లపల్లి పోలీసు వారు అప్పగించారు.ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, ఎస్ఐ ఉమా సాగర్, కానిస్టేబుల్ సంపత్ మరియు పోలీస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు..





# అసాంఘికాలకు అడ్డగా మారిన షాదిఖానా

**ప్రజల కు వెలుగులోకి రాని షాది ఖానా**

**టిఆర్ఎస్ ప్రభుత్వం 2 కోట్ల 80 లక్షలతో నిర్మాణం చేసిన షాది ఖానా**

**నిరుపయోగంగా ఉన్న వినియోగించ కుండా షాదీఖానా**

**పోలీసులకు దృష్టికి రాని షాది ఖానా**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 22**

**తెలుగు వెలుగు న్యూస్**










వనపర్తి జిల్లా కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూపాయలు 2 కోట్ల 80 లక్షలతో అత్యాధునిక హంగులతో అన్ని సౌకర్యాలతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అన్ని వసతులతో 70 ఫీట్ల వెడల్పు 130 ఫీట్ల పొడవుతో గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మించారని పేద ముస్లింల సంక్షేమర్థం వారికి సకల సౌకర్యాలతో శుభకార్యాలు నిర్వహించే విధంగా భవిష్యత్తురాలకు అందుబాటులో ఉండే విధంగా దూర దృష్టితో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు షేక్ జహంగీర్ వక్ఫ్ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ తెలిపారు.తేదీ 29-09-2023 రోజున అప్పటి మున్సిపల్ ఐటీ శాఖ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. చేసి సంవత్సర కాలం కావస్తున్న అట్టి షాది ఖానా పేద ప్రజలకు అందుబాటులో తీసుకురాక పోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ప్రజాధనం కోట్ల రూపాయలు వెచ్చించి పేద ప్రజల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని నిర్మించిన షాదీ ఖానాను కేవలం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి ఎక్కడ పేరు వస్తుందని భయంతో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దానిని ఉపయోగంలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచిందాని వారు తెలిపారు. ప్రజల సౌకర్యం కొరకు రాజకీయాలను పక్కనపెట్టి అట్టి షాదీఖానాను ప్రజలకు అందుబాటులోకి తెస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు కోరారు. షాది ఖానా నిరుపయోగంగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దయచేసి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని షాది ఖానా ను వినియోగంలోకి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. వనపర్తి నుంచి కొత్తకోట రహదారిలో ఉండే ప్రతిరోజు రాత్రి షాదిఖానలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని దీనిపైన పోలీసులు దృష్టి పెట్టాలని వారు అన్నారు షాదిఖానలో ఏమైనా సంఘటన జరిగితే బాధ్యత వహించేది పోలీస్ అధికారులు అప్పుడు ప్రతిరోజు రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ చేస్తారని ఆ సమస్య రాకముందే పెట్రోలింగ్ చేస్తే అసాంఘిక కార్యకలాపాలను పాల్పడరని జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ జాంగిర్ వారన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్

**కరీంనగర్ బ్యూరోతెలుగు వెలుగు**

కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు.

ఈ సందర్బంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారాన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు.హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక శక్తి గొప్పతనాన్ని గ్రహించాలి

**జానంపేట గుండుకేరి హనుమాన్ మరియు శివాలయం దేవాలయాల నిర్మాణానికి సహకరిద్దాం**

**షాద్ నగర్ పట్టణ యువ నాయకులు "శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్" ఔదార్యం**

**ఆలయ నిర్మాణానికి రూ. 77,777/- వేల విరాళం**

**తెలుగు వెలుగు, షాద్ నగర్, డిసెంబర్ 23:**

ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదనీ ఇది ఒక నిర్దిష్ట మార్గం అనీ అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయని అందులో ఆధ్యాత్మిక చింతన ఒకటని షాద్ నగర్ పట్టణ యువ నాయకులు శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ వారి భక్తిని చాటుకున్నారు. జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ మరియు శివాలయం నిర్మిస్తున్న దేవాలయాల పునర్నిర్మాణానికి శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ 77,777/- రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ పెద్దలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది - అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక కమిటీ నాయకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శీలం యాదయ్య, గుండు అశోక్, శీలం నర్సిములు, గుండు శివరాములు, కుర్వ మల్లేష్, సాకలి శేఖర్, సాకలి నర్సింహా, గుండు కుమార్, గుండు నవీన్, చెంద్రయ్య, మహేందర్, సాయి మరియు కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బ్రహ్మశ్రీ పాలెం మనోహర శర్మ , సారాబ్ లక్ష్మణ్ , మొరిగాడి వెంకటేష్ గురు స్వాముల ఆధ్వర్యంలో మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి 18 వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా పట్టణ కేంద్రంలో దుర్గామాత ఆలయం నుండి హరిహరపుత్ర అయ్యప్ప ఆలయ నిర్మాణం వరకు పంబారటు అయ్యప్ప నామస్మరణంతో ఊరేగింపు నిర్వహించారు. గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలేరు పట్టణ ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ పత్తి వెంకటేష్,స్వాములు అంబాల హరీష్, పాసి కంటి శ్రీనివాస్, మల్లెల శ్రీకాంత్, జూల శ్రీధర్, బల్దే చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు





## ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు

**తెలుగు వెలుగు వలిగొండ మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన చుక్క నరసమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కూతురు అనురాధతో పదో తరగతి చదివిన స్నేహితులు ఆదివారం రోజున 28 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్,వెనగంటి వెంకట్, రవి, కందుల చక్రపాణి ,గాడిపల్లి సురేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22,తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (%ూ ఖుఖీ%) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను %ూఖుఖీ% హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో ఈ రోజు సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు., ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో సమీక్షతోపాటు చర్చ నిర్వహించడం జరుగు తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుం ని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తోపాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు కె.జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. ఈ మహాసభల్లో 1.భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగిస్తారని 2.విద్యలో రాజ్యాంగ విలువలు"లి అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ .3."జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం"లి అనే అంశంపై ఎస్ఎఫ్ఐ %జీచీఖ% జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల, చిక్కుళ్ల గోవిందు, ఏ రాజశేఖర్ రెడ్డి, జె.కిరణ్ బాబు, వి. రామకృష్ణ, ఎం. రాజశేఖర్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఐ.జ్యోతి, ఆర్. రామకృష్ణ, జి. స్రవంతి, గోవింద శ్రీను, ఎం. చంద్రశేఖర్, చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పి.వీరాస్వామి చిరంజీవి,డి.శ్రీనివాస రెడ్డి, కె.చంద్రశేఖర్,ఎ.వీరస్వామి,ఆర్.నర్సయ్య, ఎట్క.నాగమణి, పచ్చిపాల సైదులు, ఎ.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల వెంట నిత్యం ఉండి అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తున్న ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని బేడ బుడగ జంగాల ఆలేరు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తురుపాటి అబ్బయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక బీసీ నాయకుడుగా గెలిచిన వ్యక్తి ఐలయ్య అన్నారు వారికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఆలేరు అభివృద్ధి ఇంకా ముందుకెళ్లడానికి సిద్ధంగా ఉంటదన్నారు ఆలేరు ప్రాంతాన్ని సాగునీరుతో శశశ్యామలం చేసిన వ్యక్తి ఐలయ్య అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీ లకు గత ప్రభుత్వాలు ఏమి చేయలేదని గెలిచిన సంవత్సరంలోనే ఆలేరు నియోజకవర్గానికి 500 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు

# వాలీబాల్ కిట్టు బహుకరణ

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఆరో వార్డు బహదూర్ పేటలో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు ఆదివారం క్రీడలని ప్రోత్సాహం చేస్తూ వార్డులోని యువకులకు వాలీబాల్ కిట్టును బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మంచికార్యక్రమాలు ఇప్పటికైనా చేస్తూ ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వాడు యూత్ అధ్యక్షులు పరిష నరేష్,వట్టిపల్లి వినయ్, గజరాజు ప్రకాష్,పుప్పాల రాజేష్, సంఘీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలు

**మెట్ పల్లితెలుగు వెలుగు (డిసెంబర్22)**

వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రి వర్యులు జి. వెంకటస్వామి (కాక) వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాక చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,కౌన్సిలర్ మర్రి సహదేవ్,మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్, పూదారి నర్సాగౌడ్,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,మాధవరెడ్డి, శ్రీనివాస్ రావు,సుద్దాల వెంకట్ గౌడ్,రాజ్ గోపాల్,జాకీర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ పెళ్లికి 5000 ఆర్థిక సహాయం అందజేసిన రిక్కుల శ్రీనివాసరెడ్డి

**చెన్నూర్ నియోజకవర్గ ప్రతినిధితెలుగు వెలుగు డిసెంబర్ 22**

జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన రామగిరి లింగయ్య లక్ష్మి పెద్ద కుమార్తె శ్రీజ ఇటీవల పెళ్లి కుదరడంతో వాళ్ల కుటుంబం పేదరికం లో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డికి చెప్పడంతో వెంటనే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, రామగిరి సదవాలి, రామగిరి మల్లేష్, రామగిరి లక్ష్మణ్, వెంకటస్వామి,రాము, గంగాధరి లక్ష్మి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫె లను ప్రారంభించిన

## – తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్





**కరీంనగర్ బ్యూరోతెలుగు వెలుగు**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫె లను ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫెలు అధికారులకు మరియు సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు.ఈ హాలును సిబ్బంది యొక్క కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు , సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. సోమవారం నుండి ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కాల్వను తలపిస్తున్న బతుకమ్మ ఘాట్

## – మొండికుంట మాజీ ఉప సర్పంచ్ మేడవరపు. సుధీర్.

**తెలుగు వెలుగు: పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,మొండి కుంట గ్రామంలో గ్రామ పొలిమేర దేవత ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణం లో దగ్గర ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలు బతుకమ్మ సంబరాల లో భాగంగా,తెలంగాణా సంస్కృతి సంప్రదాయాల కు ప్రతీక అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మ ,సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించుకుంటారు.ఇట్టి పండుగ కార్యక్రమాలకు ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామ పంచాయతీ ఘనంగా ఏర్పాట్లు చేసేది.ఈకార్యక్రమంలో భాగంగా భక్తి శ్రద్ధలతో గౌరమ్మ లకు పూజ కార్యక్రమాలు,ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించి ప్రక్కనే వున్నటువంటి పవిత్ర గోదావరి నదికి కలిసే కాలువలో బతుకమ్మ లను నిమజ్జనం చేసేవారు.

పర్యవేక్షణ లోపం ఇప్పుడు ఈ ప్రాంతం మురికి కూపం లా తయారయ్యింది.గ్రామ పంచాయతీ పాలక వర్గం లేకపోవటం తో ,అధికారుల పర్యవేక్షణ లోపం తో ఈ కాలువలో జంతు కళేబరాలు ,చెత్త మూటలు కొంత మంది పడవేయటం తో అపరిశుభ్రంగా తయారయ్యింది.దీని వలన వ్యాధులు ప్రబలే అవకాశం కూడా లేకపోలేదు.దయచేసి ఇప్పటికైనా పంచాయితీ అధికారులు అక్కడ వ్యర్థాలు వేసే వారికి జరిమానా విధించాలని ,ఆ ప్రాంతం లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.




చివరిగా..వ్యర్థాలు వేసేవారికి మనవి..

మనం ,మన ఇల్లు,ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకుంటాము.అలాగే మన వూరు ను కూడా శుభ్రం గా ఉంచాల్సిన భాధ్యత గ్రామ పౌరులుగా మనందరి మీద వుంది.ఈ వ్యర్థ పదార్థాల ద్వారా ఏదైనా వ్యాధులు ప్రభలితే గ్రామ ప్రజలతో పాటు గ్రామంలో వున్న మీ కుటుంబం నకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయి .ఈ విషమం ఎవరిని ఉద్దేశించి నేను అనట్లేదు.దయచేసి ఇప్పటికైనా వ్యర్థాలను,జంతు కళేబరాలు అక్కడ వేయకండి.ఎవరైనా వేసినట్టు మీ దృష్టికి వచ్చినా పంచాయితీ అధికారుల కు తెలియచేయండి.

# సాయి గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మహేందర్ గౌడ్

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బైరి మహేందర్ గౌడ్ ను ఆదివారంఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమార్ గౌడ్ నియామక పత్రం అందించారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగ శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటి గారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గణేష్,పట్టణ అధ్యక్షులు గంగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను నరేందర్, నాయకులు వాసు,భాను, నరసయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూర్ గ్రామస్తుల ఆందోళన

## – ఆక్రమకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

**మెట్ పల్లి తెలుగు వెలుగు (డిసెంబర్22)**

అక్రమకు గురైన అటవీ భూమిని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆత్మకూర్ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆదివారం మెట్పల్లి మండలం ఆత్మకూర్ గ్రామ పరిధిలోని అటవీ భూములను కొంతమంది పటిమీడి తండాకు చెందిన వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి,తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఆత్మకూర్ గ్రామస్తులు సమావేశమై అక్రమకు గురైన భూమి దెగ్గర ఆందోళన చేపట్టారు,విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సమస్యను సంబంధిత అధికారులకు తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళను విరమించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ ఆక్రమణల వల్ల పశువుల మేత దొరకడం కష్టమైపోయి, పశు పోషణ పూర్తిగా సంక్షోభానికి గురవుతోందని అదనంగా,అటవీ భూముల ఆక్రమణ ప్రకృతి సమతుల్యానికి క్షీణత తీసుకురావడం మాత్రమే కాకుండా,గ్రామ సమాజానికి నేరుగా హాని కలిగించే ప్రమాదం ఉందన్నారు. ఆక్రమకు గురైనా అటవీ భూమిని తక్షణమే సంబంధిత అటవీశాఖ అధికారులు వెంటనే భూమిని స్వాధీనం చేసుకోని అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# భూ భారతి భూ హారతి అయ్యేలా కనిపిస్తోంది

## - సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి

**తెలుగు వెలుగు మొగుళ్లపల్లి మండలం :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం భూ హారతి అయ్యేలా కనిపిస్తోందని సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతీసుకువస్తున్న భూమాత చట్టం, ఈ పోర్టల్ భూమేతకు దారి తీస్తుందేమోనని సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. భూమి కోసం ప్రాణమిచ్చేది సైనికుడు, రైతు మాత్రమేనన్నారు. ఏమైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించుకొని ముందుకెళ్లాలే తప్పా వ్యవస్థనే రద్దు చేయడం సరికాదన్నారు. ధరణిలో కుట్ర కోణం ఉన్నదని ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి అని..17.8 లక్షల ఎకరాలు మాత్రమే వివాదాల్లో ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత భూమోసాలు లేకుండా పోయాయన్నారు. రాష్ట్ర రైతలకు ఇది రక్షణ కవచంలా నిలిచిందన్నారు. ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని, ప్రజలు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారని తేల్చిచెప్పారు. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20 నుంచి 25 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరిగే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అందేకే కేసీఆర్ రైతుకు మాత్రమే భూమికి యాజమన్య హక్కు ఉండే విధంగా మార్పులు చేశారన్నారు. ధరణితో అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని, వంద రోజుల్లో రెవెన్యూ రికార్డులు ప్రక్షాళన చేశారన్నారు. ఆ తర్వాతే భూముల వివరాలు ధరణిలో నమోదు చేశారన్నారు. ధరణి కన్నా ముందు చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి ఉండేదన్నారు. ధరణి పోర్టల్‌తో ప్రభుత్వ భూములను కాపాడారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ చేసిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకేసారి చేయడంతో రైతులకు మేలు కలిగిందన్నారు. భూ రికార్డులు సరిగ్గా ఉండడంతోనే భూముల రేట్లు పెరిగి, రాష్ట్ర సంపద పెరిగిందన్నారు. మాన్యువల్ పహాణీలతో రాష్ట్రంలో అనేక వివాదాలు ఉండేవని వాటిని ధరణి తీర్చిందన్నారు. రాష్ట్రంలో 66 లక్షల మంది రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని, గతంలో పంట రుణాలు కూడా వచ్చేవి కావని, ధరణి వచ్చిన తర్వాత బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం మొదలుపెట్టాయన్నారు. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులు విముక్తులయ్యారని తెలిపారు. భూదాన్, అటవీ, ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు వాటిని పార్ట్ బీ లో చేర్చితే ఎంజాయ్ మెంట్ సర్వే చేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తోందని, దీని వల్ల గ్రామాల్లో లేని తగాదాలు మొదలువుతాయన్నారు. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే ఎంజాయ్ మెంట్ సర్వే తేనె తుట్టెను కదపొద్దన్నారు. మళ్లీ 32 కాలమ్ లతో పహాణీలు తెస్తే మళ్లీ పాత వ్యవస్థ వస్తుందన్నారు. రైతుల మధ్య వివాదాలు తలెత్తి, కేసులు, ఆర్థిక భారం అవుతుందన్నారు. రాష్ట్రమంతా ఒకే సారి కాకుండా దశల వారీగా రీసర్వే చేయాలన్నారు. ఎవరూ ట్యాంపర్ చేయడానికి వీలు లేకుండా పాస్ బుక్ లు ఉన్నాయని అలాంటప్పుడు భూధార్ కార్డులు ఎందుకని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుముట్టున్న ఆబాదీ భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడిందని ప్రచారం జరుగుతోందని, భూభారతి వల్ల తప్పు జరిగితే ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష వేస్తామని భయపెట్టడం సరికాదన్నారు. భూభారతిలో కౌలుదారులు, అనుభవదారుల కాలమ్ పెట్టే ఆలోచనను విరమించుకోవాలని, కౌలుదారులను వేరే విధంగా ఆదుకోవాలని సూచించారు.



సదా మీ సేవలో

# ప్రజా సేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ

**తెలుగు వెలుగు మొగుళ్లపల్లి**

శభాష్ పోలీస్ అన్నలు..ప్రజాసేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ అన్నట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి పోలీసులు ప్రజాసేవలో నిమగ్నమయ్యారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి ఎస్ఐ బోనగాల అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని ముల్కలపల్లి-పర్లపల్లి గ్రామాల మధ్యన మూల మలుపుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ళపోదలు వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండడంతో జెసిబి సహాయంతో అట్టి ముళ్ళ పొదలను బ్లూ కోర్ట్ సిబ్బంది దగ్గరుండి తొలగించేశారు తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించే పోలీసులు..ప్రజలకు ఏ ఇబ్బందులు కలిగిన ప్రజాసేవలో ముందుంటారని ఈ సందర్భంగా ప్రజలు, మానవతావాదులు, ఉద్యోగులు, మేధావులు, వారిని అభినందిస్తున్నారు.



# విఆర్వో వ్యవస్థ మళ్ళీ ఏర్పాటు చెయ్యాలి

- టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ డిమాండ్
- రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలొ పాల్గొన్న రమేష్ పాక
- తెలంగాణ టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి. రాంరెడ్డి
- టిజిటిఎ ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ ఎన్నిక
- తెలంగాణ ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో టిజిటిఎ ఏర్పాటు

**పటాన్చెరు / డిసెంబర్ 22 /తెలుగు వెలుగు :**

క్రీస్తు శకం రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ ఉన్నదని టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ అన్నారు. శనివారం రోజు పటన్ చెరు డివిజన్ లోని జిఎమ్ఆర్ కన్వెన్షన్ సెంటర్ లొ టిజిఆర్ఎస్ఎ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలొ ఆమె పాల్గొని ప్రసంగించారు. 30 వేల మంది విఆర్వో, విఆర్ఎ లను గత ప్రభుత్వం తొలిగించిందని కొంత మందిని ఇతర శాఖలకు బదిలీ చేసి రెవెన్యూశాఖ లొ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారి మనుగడ లేకుండా చేసిందని దుయ్యబట్టారు. ప అన్యాయం గా వి ఆర్ ఏ లను గెంటి వేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర డిపార్ట్మెంట్లో పని చేసుకుంటూ అక్కడ అవమానాలు పడుతున్నారని అన్నారు. ఈరోజు ఈ సమావేశం చూస్తుంటే మళ్లీ మా రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఆమె అన్నారు. ముఖ్యంగా 61 ఆ పైన విఅరెవి లకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడారు. మా బాధంతా మీ కోసమే ఎన్ని జిల్లాలు తిరిగినా కూడా మేమంతా మీకోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ మాట్లాడినా, ఏ స్టేజి మీద ఉన్న, ఏ వేదిక పై ఉన్న, ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన 61 విఆర్ఎ గురించి మాత్రం గట్టిగా మాట్లాడుతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా మన రెవిన్యూ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని తెలుసుకోవాలని తెలిపారు. భూమిశిస్తూ ఉన్నప్పటి నుంచి మనము భూములను లెక్కేసినం, సర్వే చేసినం ఏ రైతుకు ఎంత భూమి ఉంది అని లెక్కలు రాసినం అని వి ఆర్ ఓ, వి ఆర్ ఎ గురించి ప్రస్తావించారు. పేద రైతు ఎవరు, పెద్ద రైతు ఎవరు ఎవరికి సంక్షేమ ఫలాలు అందాలి అని మనమే చూసినం అని అన్నారు. గత గవర్నమెంట్ వల్ల రెవెన్యూ డిపార్ట్మెంట్లో వచ్చినటువంటి అలజడి వల్ల ముఖ్యంగా నష్టపోయింది పేద ప్రజలే అని అన్నారు. ఎందుకంటే ఒక సామాన్య రైతు కావచ్చు, ఒక పేద రైతు కావచ్చు, పేద వర్గాల ప్రజలు కావచ్చు వాళ్లకి ఏదైనా అన్యాయం జరిగితే మొట్ట మొదట ఒక సహాయం కోసం ఒక రెవెన్యూ విఆర్ఏ దగ్గరికి వెళ్లేవారని గుర్తు చేశారు. ప్రజలు తాను ఏ పరిస్థితుల్లో ఉన్నాను తనకు ఎలిజిబిలిటీ ఉందా అని విఆర్వోనె అడిగే వారని చెప్పారు. గవర్నమెంట్ స్కీమ్ తమకేమైన వస్తాయా, ఇల్లు వస్తుందా, రేషన్ కార్డులు కొత్తగా వస్తున్నాయా అని మొట్ట మొదట ఒక విఆర్ఏ దగ్గరికి పోయి ప్రజలు సహాయం అడుగుతారని గుర్తు చేశారు. ఎమ్మార్వోలకు వీఆర్వోల ద్వారా చాలా వరకు సహాయం తీసుకొని నోటీసులు ఇవ్వడం జరిగేదని చెప్పారు. మొదటగా గ్రామాల్లో విఆర్వోలే ఎంక్వయిరీలు పూర్తి చేసేవారని గుర్తు చేశారు. విఆర్వోలని మళ్ళీ బ్యాక్ తీసుకురావాలి వీఆర్ఏలు ఇతర డిపార్ట్మెంట్లో పోయినవారు వాపసు రావాలని అన్నారు. అనంతరం టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి టిజి ఎ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పాక లు పాల్గొని ప్రసంగించారు. ఈ సంఘము యొక్క ముఖ్య ఉద్యేశం రెవెన్యూ శాఖను కాపాడు కోవడానికే నని స్పష్టం చేశారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సంఘము పనిచేస్తుందని వివరించారు. ఈ సమావేశం పలువురు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు ఎదురుకొంటున్న సమస్యలగురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన వారిని శాలువలతో సన్మానించారు. ఇంకా విఆర్వోలు, తహాశీల్దార్ లు వివిధ రెవెన్యూశాఖ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు.




# తెలుగు బుక్ అఫ్ రికార్డు లో చోటు దక్కించుకున్న గాలిపెల్లి కుమార్.

**కరీంనగర్ తెలుగు వెలుగు**

విజయవాడ జిల్లాలోని బందర్ రోడ్ లోని రాకూరు , గ్రంథాలయంలో తెలుగు కాల రత్నాలు స%శీ%స్మృత సంస్థ ,వారి ఆధ్వర్యంలో తెలుగు జాతీయ పురస్కరఓ తీసుకున్నారు కుమార్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు దీనికిగాను కుమార్ ని పెద్దల సమక్షంలో ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ స్వచ్ఛంద సేవకులు ఘనంగా గజ మాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాల్ని గుర్తించి గత 12 సంవత్సరాల నుంచి రక్త దానాలు అన్నదానాలు సేవా కార్యక్రమాలు వివిధ ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాల్లో మన నిర్వహించడం అలానే దీనికి సంస్థ కి మనకి సహకరిస్తున్న దాతలకి మిత్రులకి శ్రేయోభిలాషులకి సేవా సభ్యులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ ఈరోజు చేస్తున్న సేవా కార్యక్రమాలే మనల్ని ఈ స్థాయికి తీసుకొచ్చాయని దీనికి ముఖ్యంగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రక్త దాతలకు ప్రతి ఒక్కరికి అలానే సోషల్ మీడియా అన్నలకు, మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకి ఈ అవార్డుని అంకితం ఇస్తున్నాను .



# కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్నమాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

**తెలుగు వెలుగు వలిగొండ మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు,రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి,పానుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం,వాకిటి రాంరెడ్డి ఈ అవార్డు కార్యక్రమంలో వలిగొండ మండలం మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కి కిసాన్ సేవ రత్న అవార్డు మంత్రిగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేసినారు. ఈ గ్లోబల్ సదస్సులో వేణు రెడ్డి. భవాని రెడ్డి.మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు.జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణీ లో చిన్నారులు పాల్గొన్నారు. సేంద్రియము స్టాల్స్ ఏర్పాటు చేసినారు. రైతులకు ఘనంగా సన్మానం చేసినారు.



# పాడి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శ్రీకృష్ణ పాల సంఘం సభ్యులు ఎలుగల రంగయ్య గత కొద్ది రోజుల క్రితం చనిపోగా ఆదివారం మదర్ డైరీ సంస్థ నుండి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ దూడల సురేష్, డైరెక్టర్లు జూ కంటి శంకర్, మొరిగాడి అశోక్, గాండ్ల శ్రీకాంత్,రత్నకుమార్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వలస గొత్తికోయాల సంక్షేమమే పోలీసుల లక్ష్యం

## - ఎస్ఐ. రాజేందర్.

**తెలుగు వెలుగు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరక గూడెం మండలంలో వలస అధివాసులైన గొత్తి కోయాల సమస్యలను పరిష్కరించడమే పోలీసుల లక్ష్యమని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఆదివారం అనంతారం పంచాయితీ కొత్తూరు వలస ఆదివాసీ గ్రామస్థులకు ఎస్ఐ రాజేందర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ విద్య, క్రీడలలో ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామాలకు అనుమానితులుగా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.



# కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

**తెలుగు వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 22**

జిల్లా లో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఎం.పి,జి.వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత,బడుగు, బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని,ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్,వ్యవసాయం శాఖ అధికారి గోపాల్ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు నుండి ఫుట్బాల్ మ్యాచ్లో రాష్ట్రస్థాయిలో ఆరుగురు ఎంపిక

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామం నుండి యువకులు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ఫుట్బాల్ కప్ మ్యాచ్లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించడం అదేవిధంగా ఆరుగురు ప్లేయర్స్ ను స్టేట్ లెవెల్ లో ఎంపిక చేయడం గర్వకారణం ఎంపికైన వారిలో రాజేష్ రాజు వెంకటేష్ దినేష్ వీరేందర్ పవన్ లను ఆదివారం గ్రామస్తులు వారిని అభినందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

## ఎం ఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దాలని చూస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిందని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశాన్ని కుల మత ప్రాంతాలుగా విభజించి పరిపాలించాలని చూస్తున్న నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఐక్యంగా కలిపి ఉంచుతున్న భారత రాజ్యాంగం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అక్కసు వెలగకుతుందని దేశ ప్రజలందరూ ఇది గమనిస్తున్నారని భవిష్యత్తులో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన విధంగా దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. గత పదిన్నర సంవత్సరాల తమ పాలనలో దేశ ప్రజలకు ఏం చేశామో చెప్పుకోలేని స్థితిలో బిజెపి పాలకులు ఉన్నారని దేశ ప్రజలను మభ్యపెట్టి తమ మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా వాళ్ళ దృష్టిని మరల్చి ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశాన్ని అమ్మేస్తున్నారని అన్నారు ప్రధానమంత్రి ఇప్పటికైనా స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కాసుల నరేష్, చెక్క పరశు రాములు, మోరిగాడి అంజయ్య,మాదాని నవీన్,చింతల నాగరాజు, ఎండి అఖిల్,గొడుగు దాసు, గనగాని రాజు, యాసారపు ప్రసాద్, బొడ్డు కృష్ణహరి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# మా హామీలన్నీ అమలు కాకపోవడం నిజమే..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు కావడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించారు. పలు పథకాలకు చెల్లింపులు కూడా సక్రమంగా జరగడం లేదని కూడా ఆయన పరోక్షంగా ఒప్పుకున్నారు. అదే సమయంలో ఇందుకు కారణం బీఆర్ఎస్ పార్టీ, నాటి ప్రభుత్వమేనని ఆరోపించారు. తద్వారా ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రతిపక్షం మీదికి నెట్టేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో పరిపాలన గాడితప్పిందని, జరగాల్సిన రీతిలో పనులు జరగడం లేదని ప్రజలు, మేధావులు అభిప్రాయపడుతుండటం కొన్ని మీడియా సంస్థలు చేసిన సర్వేల్లో కూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వంద రోజుల్లోనే హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది గడిచినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తూ వివిధ సామాజిక వర్గాలు రోడ్డెక్కుతున్న సందర్భంలో.. ముఖ్యమంత్రి ఆ వైఫల్యానికి విపక్షమే కారణమని చెప్పడానికి ప్రయత్నించడం పట్ల రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతున్నది.అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమలు చేయలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. శాసనసభలో శనివారం రైతుభరోసాపై జరిగిన చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతులకు రైతు భరోసా ఇవ్వలేకపోతున్నామని, కౌలు రైతులకు సాయం చేయలేకపోతున్నామని, మహిళలకు ఇస్తామన్న డబ్బు ఇవ్వలేకపోతున్నామని, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమయానికి చేయలేకపోతున్నామని, హాస్టళ్ల బిల్లులు కట్టలేకపోతున్నామని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు తులం బంగారం ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పుల కారణంగానే హామీలు అమలు చేయలేకపోతున్నామని చెప్పారు. రాష్ట్రానికి వస్తున్న ఆదాయం, తెస్తున్న అప్పులన్నీ గతంలో చేసిన అప్పులు చెల్లించేందుకే సరిపోతున్నాయని అన్నారు. 'నా దగ్గర రూ.1.27 లక్షల కోట్లు ఉంటే అద్భుతాలు సృష్టించేవాడిని. రైతులకు అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చేవాడిని, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపాయి బకాయి లేకుండా చెల్లించేవాడిని, దవాఖానలకు బిల్లులు చెల్లించడమే కాదు.. నెల అడ్వాన్స్ ఇచ్చేవాడిని. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారంటీ అయినా ఆలస్యం అయిందంటే ఆ పాపం ఈ పాపాత్ములదే' అని వ్యాఖ్యానించారు. తాము ఏడాది కాలంలో రూ.1.27 లక్షల కోట్లు అప్పులు తెచ్చామని చెప్పారు.

### రూ. 2 లక్షలు మాత్రమే మాఫీ చేస్తామన్నాం

రుణమాఫీ పూర్తి చేయలేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన ఆరోపణలపై సీఎం స్పందించారు. తమ పార్టీ మ్యానిఫెస్టోలో రూ. 2 లక్షల వరకు మాత్రమే రైతుల అప్పు తీరుస్తామని చెప్పామని గుర్తుచేశారు. ఇందులో భాగంగానే ఇప్పటివరకు 25,35,963 మంది రైతులకు రూ. 20,616 కోట్లు రుణమాఫీ చేసిందని తెలిపారు. ఒకవేళ రూ. 2 లక్షల లోపు రుణం మాఫీకానివారు ఎవరైనా ఉంటే లెక్కలు ఇవ్వాలని సూచించారు. మాట తప్పని, మడమ తిప్పనిది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రూ. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్నవారి పరిస్థితి ఏమిటన్న ప్రశ్నకు సీఎం స్పందించలేదు.

### ఇక్కడున్నోడిని తొక్కితే..

ఒక దశలో సీఎం రేవంత్‌రెడ్డి సహనం కోల్పోయి బీఆర్ఎస్ సభ్యులపై దూషణ పర్వానికి దిగారు. 'ఇక్కడికి ఉత్తగ రాలే.. తొక్కుకుంటూ వచ్చిన.. ఇక్కడున్నోడిని తొక్కితే అక్కడికిపోయిండు' అని వాఖ్యానించారు. 'పదేండ్లలో వీళ్లు చేసిన పాపానికి ఉరి తీసినా తప్పులేదు' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'నా నిబద్ధతను మీరా ప్రశ్నించేది.. మీరెంత.. మీ స్థాయెంత' అంటూ మండిపడ్డారు. తాను, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గన్‌మెన్లు లేకుండా నల్లగొండ జిల్లాలో ఎక్కడికి రమ్మన్నా వస్తామని, కేటీఆర్, హరీశ్‌రావు కూడా రావాలని సవాల్ విసిరారు. మూసీని అభివృద్ధి చేయాలో వద్దో ప్రజలనే అడుగుదామని అన్నారు. రూ.100 కోట్లు అదానీకి వెనక్కి ఇవ్వడం వల్ల తనకు వచ్చిన నష్టమేమీ లేదని చెప్పారు.

### సీఎం ప్రసంగంపై బీఆర్ఎస్ అభ్యంతరం

రైతు భరోసాపై చర్చ పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఇతర విషయాలను ప్రస్తావించడంపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను కేవలం రైతుభరోసాపైనే మాట్లాడాలని ఆదేశించి.. ముఖ్యమంత్రి మాత్రం ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని స్పీకర్‌కు తెలిపారు. ముఖ్యమంత్రి అప్పుల విషయంలోతప్పుడు లెక్కలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓ దశలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగానికి అడ్డుతగిలారు. దీంతో సభలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొన్నది.

### ప్రభుత్వంలో క్రైస్తవులకు సముచిత స్థానం

ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో క్రైస్తవులకు సముచిత స్థానం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులోనూ ప్రాధాన్యమిస్తామని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ మిరాకిల్ మంత్ అని, ఏసుప్రభువు, సోనియాగాంధీ, తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది ఈ నెలలోనేని గుర్తుచేశారు. ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని, రాష్ట్రంలో క్రైస్తవులకు వందశాతం రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు.

### లగచర్లలో రాజకీయం

లగచర్లలో భూమి విలువ తక్కువ ఉన్న 1300 ఎకరాల్లో పరిశ్రమలు పెట్టి, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయత్నించామని రేవంత్ అన్నారు. కానీ కోట్ల రూపాయలు పంపించి రైతులతో రాజకీయం చేయించారని ఆరోపించారు. వారికి మద్యం తాగించి అధికారులపై దాడులు చేయించారని బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేశారు.

### రాష్ట్ర అప్పులు రూ. 7.22 లక్షల కోట్లు

ఈ నెల 18 నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పు రూ.7,22,788 కోట్లు అని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మార్కెట్ రుణాలు రూ. 3,89,673 కోట్లు అని, ఎస్‌పీవీ, కార్పొరేషన్లకు గ్యారెంటీ ఇచ్చి ప్రభుత్వమే చెల్లించే రుణాలు రూ.1,27,208 కోట్లు అని, ప్రభుత్వ గ్యారెంటీతో కార్పొరేషన్లు తీసుకుని, కార్పొరేషన్లే చెల్లించే రుణాలు రూ.95,462 కోట్లు అని, గ్యారెంటీలు లేకుండా కార్పొరేషన్లు తీసుకున్న రుణాలు రూ. 59,414 కోట్లు అని వివరించారు. మొత్తంగా శ్వేతపత్రంలో పెట్టిన అప్పులు రూ. 6,71,757 కోట్లు అని తెలిపారు. ఇవి కాకుండా బిల్లుల బకాయిలు రూ. 40,154 కోట్లు కలిపితే మొత్తం అప్పులు రూ. 7,11,911 కోట్లు అని వివరించారు. ఇక తాము తీసుకున్న అప్పు రూ.1.27 లక్షల కోట్లు అని తెలిపారు. ఇందులో పాత అప్పులు, బకాయిలు చెల్లించగా ప్రస్తుత అప్పు రూ.7,22,788 కోట్లు అని సీఎం తెలిపారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన రూ.15వేల కోట్ల అప్పును బీఆర్ఎస్ ఖాతాలో వేశారన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై సీఎం సమాధానం ఇవ్వలేదు.

### స్వతంత్ర భారత చరిత్రలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ చేసినం

27 రోజుల్లో మూడు విడుతల్లో రూ.2 లక్షల వరకు రుణాలున్న వారికి రూ.17,869 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మాది. ఈ భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా చేయనంత గొప్పగా రుణమాఫీ తెలంగాణ రాష్ట్రంలో చేశాం. నవంబర్ 30న 3.13 లక్షల మంది రైతులకు రూ.2,747 కోట్లు మళ్లీ రుణమాఫీ చేసినం. మొత్తంగా మొదటి సంవత్సరంలో 25,35,963 మంది రైతులకురూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినం. ఇది మా పనితనం సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ కానే కాలె మాకెప్పుడు చేస్తరు?కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోరా(బీ) సమీపంలోని ప్రధాన రోడ్డుపై బైఠాయించిన రైతులు. రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతులందరికీ రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటిస్తుండగానే.. అదే సమయంలో రుణామాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగడం గమనార్హం.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**గంపలగూడెం,తెలుగు వెలుగు ప్రతినిధి:**

గంపలగూడెం మండలం, ఊటుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం నాడు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా మంజులాదేవి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామానుజన్ జీవిత చరిత్ర, నిత్యజీవితంలో గణితం యొక్క ఆవశ్యకత ను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అలాగే పెనుగొలను శాఖ గ్రంథాలయంలో కూడా జాతీయ గణిత దినోత్సవం గ్రంథాలయ అధికారిణి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 22 రామానుజన్ పుట్టినరోజు అని అందువలన అదే రోజు( డిసెంబర్ 22) దేశవ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని, ప్రపంచంలోనే గణిత మేధావుల్లో ఒకరుగా రామానుజన్ పేరుపొందారని అన్నారు.



# నాగరాజు కుటుంబానికి 13వేల ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 22,తెలుగు వెలుగు :**

గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన గరిడేపల్లి ఎంపీపీ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన దివంగత ఇందిరాల నాగరాజు కుటుంబానికి కోదాడ డివిజన్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున రూ 13 వేలు ఆర్థిక సాయం ఆదివారం కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో నాగరాజు పిల్లల చదువులకు, అవసరాలకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న,ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కామల్ల దుర్గారావు, హుజూర్నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఉప్పల బోసు బాబు, మొలుగూరి నాగరాజు,ఇందిరాల రాము సీతారాములు, సుధాకర్, సైదులు, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## వసుంధర రాజే కాన్వాయ్‌లోని

# వాహనం బోల్తా..

మొదటి పేజీ తరువాయి

అనంతరం వసుంధర రాజే తన కాన్వాయ్‌లో తిరుగు ప్రయాణమయ్యారు.కాగా, రోహత్, పానిహరి క్రాస్‌రోడ్ సమీపంలో బైక్‌ను తప్పించే క్రమంలో వసుంధర రాజే కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం బోల్తాపడింది. దీంతో ఆ వాహనంలోని నలుగురు పోలీసులు గాయపడ్డారు. ఇది గమనించిన వసుంధర రాజే వెంటనే తన కారు ఆపించి కిందకు దిగారు. గాయపడిన పోలీసులను అంబులెన్స్‌లో బాలి ఆసుపత్రికి తరలించేందుకు ఆమె సహకరించారు. పాలి జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని ధృవీకరించారు.

# అల్లు అర్జున్‌కు అండగా కేంద్రమంత్రి బండి సంజయ్..

మొదటి పేజీ తరువాయి

శ్రీతేజ్ కోలుకోవాలని అంతా కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఎంఐఎంతో కలిసి సినిమా లెవల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టు కథ అల్లారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. సమస్య ముగిసిన తర్వాత కూడా ఎంఐఎం సభ్యుడితో సీఎం మళ్లీ లేవనెత్తారని చెప్పారు. పక్కా ప్లాన్ ప్రకారం అసెంబ్లీ వేదికగా సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేశారని ఆరోపించారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలుచేశారని మండిపడ్డారు.గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్నారని.. వారిని ఏనాడైనా పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ ప్రశ్నించారు. ఆ మరణాలకు మీరు బాధ్యత వహించారా అని నిలదీశారు. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా అని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ కక్ష సాధింపులు మానుకోవాలని హితవు పలికారు.

# చిందు కళాకారుల పట్ల ఎమ్మెల్యే సామెల్ మాట్లాడిన విధానాన్ని ఖండిస్తున్నాం

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 22**



గత మూడు రోజుల క్రితం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చిందు కళాకారుల పట్ల మాట్లాడిన విధానాన్ని రాష్ట్ర ఎస్సీ ఉపకులాల కన్వీనర్ పిల్లుట్ల పశుపతి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల తీరును విమర్శిస్తూ తెలంగాణ జానపదానికి మూలమైన చిందు యక్షగాన కళాకారుల వేషధారణ మరియు వారి కలలు అవహేళన చేస్తూ సాక్షాత్తు అసెంబ్లీలో మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని ఎమ్మెల్యే సామిల్ మాదిగ అంటూ కులం చిందు వాళ్ల బాగోతంలో ఒక్కడే మూడు వేషాలు మారుస్తూ వేసే వేషం లాగా ప్రతిపక్షాలు వేషం వేస్తున్నారని దిగజారి మాట్లాడడం బాధాకరమన్నారు వెంటనే చిందు కళాకారులకు క్షమాపణ చెప్పాలని కోరారు. మాదిగ జాతి అవునత్యాన్ని గొప్పతనాన్ని పూర్వం నుండి వెలిగెత్తి చాటి చెప్పిన జాతిని అవమానించారు ఈ చిందుల కల బాగోతల కల కాదు యక్షగాన కల అని సదరు శాసనసభ్యులు తెలుసుకోవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాజలింగం, ముకుందం,స్వామి, నాగరాజు వివిధ ఉప కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana

Cell: 9705043131, 9948462690